



# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229



రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు.. కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని.. వారి సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలకు దిక్సూచిగా మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

సాయి సూర్య తెలుగు దిన పత్రిక

మీలో చక్కని వేదికగా నిలుస్తోంది. ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి 99493 60937, 9100900931



ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 29 ఎడిటర్ : పాలగోని రాజేష్ శనివారం 22 -02-2025 పేజీలు : 8 వెల : 4-00


## కేంద్రానికి రెండు రాష్ట్రాలూ ఒక్కటే




బిసిలను అవమానించేలా ప్రధానిపై విమర్శలు
పురంధేశ్వరి ఘాటు విమర్శలు




## ఒక్కరోజు కూడా కాలేదు.. అప్పడే విమర్శలా

మాజీ సిఎం అతిశీ వ్యాఖ్యలపై సిఎం రేఖాగుప్తా మండిపాటు

## మహిళల రక్షణ విషయంలో రాజీపడరాదు

పోలీసులు కఠిన వైఖరి అవలంబించాల్సిందే
ఉన్నతాధికారులతో సమీక్షలో హోంమంత్రి అనిత




# ఎవరి పాలన ఏందో తేలుద్దాం

- కెసిఆర్, మోడీ, నా పాలనపై చర్చచేద్దాం
- కెసిఆర్, కిషన్ రెడ్డిలకు సిఎం రేవంత్ బహిరంగ సవాల్
- పాలమూరు ప్రాజెక్టులను ఎండబెట్టిన ఘనత కెసిఆర్‌దే
- ఉమ్మడి జిల్లా అభివృద్ధి కోసం ఎన్ని కోట్లయినా ఖర్చు చేస్తా
- మెడికల్ కాలేజీకి చిట్టెం నర్సిరెడ్డి పేరు ఖరారు
- నారాయణపేట జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన






నారాయణపేట,**సూర్యటుడే న్యూస్**
పదేళ్ల బీఆర్ఎస్ పాలన ..11 ఏళ్ల మోదీ పాలన.. ఏడాది కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్దమా అని సిఎం రేంవత్ అన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి చర్చకు రావాలని అన్నారు. చర్చలో తాను ఓడితే ముక్కు నేలకు రాస్తానని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలకు ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.ప్రజాపాలన బాగలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయ న్నారు
తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యగాలు ఇచ్చాం. .21 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేశామని చెప్పారు. పరిశ్రమలు ,ప్రాజెక్టులు రాకుండా బీఆర్ఎస్,బీజేపీ అడ్డుకుంటుందని మండిపడ్డారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత మక్తల్, నారాయణపేట్ ,కొడంగల్ ప్రాజెక్టులను మొదలు పెట్టానన్నారు. కేసీఆర్ గట్టిగా కొడతానంటున్నావ్.. గట్టిగా కొట్టడానికి అది ఫుల్లా.. ఆఫా.. కొట్టాలనుకుంటే ముందుగా మీ బిడ్డను ,కొడుకును, అల్లుడిని

## హామీలను ప్రశ్నిస్తే .. హరీష్ రావుపై కేసులు

తెలంగాణలో అరాచక శక్తులు రాజ్యమేలుతున్నాయి
బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శలు





హైదరాబాద్,**సూర్యటుడే న్యూస్**: రేవంత్ రెడ్డి హామీలపై ప్రశ్నిస్తున్నందుకే హరీశ్‌రావుపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. తెలంగాణలో అరాచక శక్తులు రాజ్యమేలుతు న్నాయని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ మీడియాతో మాట్లాడారు.ఎన్నికల్లో ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ నేతలు ప్రజలపై మత్తు మందు చల్లారు.

మిగతా 2లో

### భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలి


హైకోర్టును ఆశ్రయించిన కేసీఆర్, హరీశ్‌రావు




## అధికార మహాయుతి కూటమిలో విభేదాలు

- తన పపవరేంటో అందరికీ తెలుసు
- డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే కీలక వ్యాఖ్యలు








## మరాఠీ సాహిత్య సమ్మేళనంలో ఆసక్తికర ఘటన

### పవార్‌కు చేయి అందించి..మంచినీళ్లు ఇచ్చిన మోడీ

న్యూఢిల్లీ,**సూర్యటుడే న్యూస్**: దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 98వ అఖిల భారత మరాఠీ సాహిత్య సమ్మేళనంలో ఆసక్తికర ఘటన జరిగింది. విజ్ఞాన్ భవన్ వేదికగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎన్సీపీ అధినేత శరద్ పవార్ నడుమ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. శరద్ పవార్ కుర్చీలో కూర్చోవడానికి మోదీ సాయం

# రుణమాఫీపై అందమైన కట్టుకథలు



- గాంధీభవన్ దాకా వచ్చిన వారు మీ ఇంటికీ వస్తారు
- ఆరు గ్యారెంటీలపై ఇంకా నిలదీస్తారు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,ఫిబ్రవరి21**సూర్యటుడే న్యూస్**
అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజలు నిలదీస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇప్పటికీ చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదని,
రైతుల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయని హరీశ్‌రావు తెలిపారు. గాంధీ భవన్ వద్ద ధర్నాకు దిగిన రైతు విషయంలో హరీశ్‌రావు స్పందించారు

మిగతా 2లో

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
శనివారం 22 ఫిబ్రవరి 2025

# ఎవరి పాలన ఏందో తేలుద్దాం

(మొదటి పేజి (తరువాయి)



కొట్టు..మమ్మల్ని కొడితే మా కార్యకర్తలు ఊరుకుంటారా? ఇచ్చిన హామీలను ఐదేళ్లలో పూర్తి చేసే బాధ్యత నాదే అని రేవంత్ అన్నారు. గత పాలకులు పాలమూరు జిల్లాను పట్టించుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 'పదేళ్ల పాటు ఏగ్రామంలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించింది. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు. అంతకు ముందు ఎంపీగా గెలిపిస్తే.. ఏ నాడూ పాలమూరు గురించి పార్లమెంట్‌లో ప్రస్తావించలేదు. తెలంగాణ సాధించుకున్న తర్వాత కూడా ఈ జిల్లాకు న్యాయం జరగలేదు. గతంలో కొందరు సీఎంలు పాలమూరు పేరు చెప్పి రాజకీయం చేశారు కానీ, జిల్లాకు చేసిందేమీ లేదు. భీమ, నె÷– టటెంపాడు, కోయిల్‌సాగర్, సంగంబ ండం, కల్వకుర్తి ప్రాజెక్టుల పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేదు. పదేళ్లలో పాలమూరు–ం ంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఇవాళ చంద్రబాబుతో పంచాయితీ ఉండేది కాదు. వైఎస్ఆర్, జగన్ పోతిరెడ్డిపాడు ద్వారా కృష్ణా నీళ్లు రాయలసీమకు తరలించుకుపోతుంటే కేసీఆర్ నోరెత్తలేదు. నా మీద పగతో మక్తల్–నారాయణపేట–కొడంగల్ ప్రాజెక్టును పక్కన పడేశారు.ప్రజా పాలన సరిగా లేదని విమర్శలు చేస్తున్నారు. పదేళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు, 12 ఏళ్ల నుంచి మోదీ ప్రధానిగా ఉన్నారు, 12 నెలలుగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలో ఉంది. ప్రతిపక్ష నేతగా కేసీఆర్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు వస్తే ముఖ్యమంత్రిగా నేను సిద్ధం. గత పదేళ్ల పాలనపై చర్చిద్దాం.. చర్చలో ఓడితే ముక్కు నేలకు రాస్తా. పదేళ్లలో ఏమీ చేయని వాళ్లు ఏడాదిలోనే కాంగ్రెస్ ఏమీ చేయలేదని అంటున్నారు. పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు, పరిశ్ర మలను అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నా రు. మోసగాళ్ల మాటలు విని భూసేకరణను అడ్డుకోవద్దు. భూమి కోల్పోయిన వారికి మంచి పరిహారం ఇచ్చి న్యాయం చేసే బాధ్యత నాదని సీఎం అన్నారు. ఇకపోతే ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధి కోసం ఎన్ని వేల కోట్లయినా ఖర్చుచేస్తానన్నారు. నారాయణపేట జిల్లా అప్పకపల్లిలో మెడికల్ కాలేజీ,హాస్టల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్..70 ఏండ్ల తర్వాత మహబూబ్ నగర్ జిల్లా వ్యక్తికి సీఎం అయ్యే అవకాశం వచ్చింది. జిల్లా అభివృద్ధి కోసం చేయాల్సినవన్నీ చేస్తా. నా జిల్లా అభివృద్ధి కోసం ఎన్నివేల కోట్ల రూపాయలైనా రాష్ట్ర బడ్జెట్లో కేటాయిస్తా. జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటా. ఇక్కడి మెడికల్ కాలేజీకి చిట్టెం నర్సిరెడ్డి పేరు పెట్టాలని అదేశిస్తున్నా అని రేవంత్ అన్నారు. ఇక్కడి ఎమ్మెల్యే పర్ణికా ఓ డాక్టర్ కావడం ఇక్కడి మెడికోల అదృష్టమన్నారు. మీ అవసరాలు ఎంఎల్ఏ కు చెప్పాల్సిన పనిలేదు. ఈ వృత్తి ఓ మానవీయ దృక్పథంతో చేయాల్సిన పని. ఇక్కడి పారా మెడికల్ సిబ్బందికి మిడిల్ ఈస్ట్ లో చాలా డిమాండ్ ఉంది.. ఆ కోవలో కూడా మీ ఉపాధి కోసం ప్రభుత్వం ఆలోచిస్తుంది. జీవితంలో ఇది చాలా కీలక సమయం.. మీరు వినియోగి చుకుని చదువులో రాణించాలి. పేదలకు నాణ్యమైన వైద్యంఅందాలి. మారు మూల గ్రామాల పేదలకు వైద్య సేవలందిస్తాం. టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ లేకుండా గొప్ప డాక్టర్లు కాలేరు. అద్దాల మేడలు అభివృద్ధి కాదని అంబేద్కర్ చెప్పారు.

# హామీలను ప్రశ్నిస్తే .. హరీష్ రావుపై కేసులు

(మొదటి పేజి (తరువాయి)

పాలన అమలు చేస్తామని హామీ ఇచ్చి ప్రతీకార పాలన అమలు చేస్తున్నారు. బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్‌రావుపై రేవంత్ రెడ్డి కక్ష గట్టి ఓ నేరస్తుడు చక్రధర్‌తో పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించారు. అధికారులను పావులుగా వాడుకుని హరీశ్‌రావును ఎంతగా వేధించినా ప్రజల పక్షానే ఉంటారు. హరీశ్‌రావు ఏడు సార్లు సిద్దిపేట నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. కొవిడ్ సమయంలో వైద్యారోగ్య శాఖ మంత్రిగా ఎన్నో సేవలు అందించారు. రేవంత్ రెడ్డిలాగా హరీశ్‌రావు ఓటుకు నోటు కేసులో పాలుపంచుకోలేదని అన్నా రు. ఏదైనా చేసి దేంట్లోనైనా హరీశ్‌రావును ఇరికించాలని రేవంత్ రెడ్డి విశ్వ ప్రయత్నం చేశారు. రేవంత్ రెడ్డిని హామీలపై ప్రశ్నిస్తున్నందుకే హరీష్ రావుపై కక్ష గట్టారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎగవేతల రేవంత్ రెడ్డి అన్నందుకు మానకొండూరు పీఎస్‌లో కేసు పెట్టారు. యాదాద్రిలో రేవంత్ రుణ మాఫీ ఒట్టు పెట్టి మాట నిలుపుకోనందుకు హరీష్ రావు ప్రశ్నిస్తే అక్కడ కూడా కేసు పెట్టారు. ఇలా చిన్న చిన్న అంశాల్లో హరీశ్‌రావుపై కేసులు పెడుతున్నారు. పోలీసు ఉన్నతాధి కారులు రేవంత్ అడుగులకు మడుగులొ త్తుతున్నారు. పంజాగుట్ట కేసులో హరీశ్‌రావు దగ్గర కేవలం మూడు నెలలు పనిచేసిన వంశీని డీసీపీ చేసిన టార్చర్ అంతా ఇంతా కాదు. హరీశ్ రావు పేరు చెప్పాలని లేదంటే చంపేస్తామని డీసీపీ విజయ్ కుమార్ బెదిరించారు. నేను కూడా ఐపీఎస్ అధికారిగా పని చేశాను. సీఎంలు ఒత్తిడి చేసినంత మాత్రాన ఐపీఎస్ అధికారి పక్షపాతంతో వ్యవహరిస్తారా..? ఒత్తిడికి తలొగ్గలేమని చెప్పి విజయ్ కుమార్ లాంటి వాళ్ళు ఉద్యోగాలను వదిలివేయడం మంచిది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.చక్రధర్‌పై రకరకాల కేసులు ఉన్నాయి. లైంగిక దాడి వంటి తీవ్ర నేరారోపణలు చక్రధర్‌పై ఉన్నాయి. 1900 మందిని ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన కేసు చక్రధర్‌పై ఉంది. కిడ్నాప్ కేసు కూడా చక్రధర్‌పై ఉంది. చక్రధర్ రేవంత్ ప్రోద్భలంతోనే హరీశ్‌రావుపై పంజాగుట్టలో కేసు పెట్టారు. . ఆ తర్వాత పంజాగుట్టలో ఫిర్యాదు చేయగానే కొన్ని గంటల్లోనే హరీశ్‌రావుపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటి నుంచి హరీశ్‌రావు, ఆయన అనుచరగణంపై పోలీసులు కక్ష గట్టి వ్యవహరిస్తున్నారు అని ఆర్ఎస్పీ తెలిపారు.

## కేంద్రానికి రెండు రాష్ట్రాలూ ఒక్కటే

విజయవాడ,ఫిబ్రవరి21 కేందప్రభుత్వానికి తెలుగు రాష్ట్రాలు రెండూ.. తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ సమానమేనని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు.. ఎంపీ పురంధరేశ్వని అన్నారు. ప్రధానమంత్రి కులాన్ని లీగల్లీ కకన్వర్టెడ్ అని అనడం ...బీసీ లను అవమానించినట్టేనని పురంధరేశ్వరి చెప్పారు. ముస్లింలను బీసీలలో చేర్చడాన్ని ప్రజలు ఆలోచించాలని కోరారు. హస్తకళల కోసం విశ్వకర్మ యోజన ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన జలజీవన్ పథకాన్ని కేంద్రమే అమలు చేసిందని చెప్పారు. 2000 వ సంవత్సరంలో ప్రధాని కులాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే బీసీ కేటగిరీలో చేర్చిందంటూ... జనాభా ప్రతిపాదికన బడ్జెట్ కేటాయిస్తారని... ఎన్డీఏ కూటమి వచ్చాక కట్టిన పన్నులలో 42శాతం వాటా ఇస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల గురించి మాట్లాడుతూ రెండు రాష్ట్రాలలో ఎమ్మెల్సీ సీట్లు బీజేపీ గెలుస్తుందన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఆయుష్మాన్ భారత్ ద్వారా కేంద్రం పేదలకి వైద్యం అందిస్తోందన్నారు. తెలంగాణలో అయుస్మాన్ భారత్ అమలు చేయడం లేదని.. నిరుపేదలు,వయస్సు పై బడిన వారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అయుష్మాన్ భారత్ అమలు చేయకుండా మోసం చేస్తుందన్నారు.

## రుణమాఫీపై అందమైన కట్టుకథలు

. అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ.. మిమ్మల్ని నిలదీసేందుకు తుంగతుర్తి నుంచి గాంధీ భవన్ దాకా వచ్చిన రైతు తోట యాదగిరి గారికి ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. మీరిచ్చిన ఆరు గ్యారెంటీలు ఎన్నికల గారడీనేనని, 420 హామీల అమలు వట్టి బూటకమేనని తెలంగాణ ప్రజలు తక్కువ సమయంలోనే తెలుసుకున్నరు. మిమ్మల్ని నిలదీసేందుకు ఒక్కొక్కరిగా గాంధీ భవన్‌కు చేరకముందే పాపపరిహారం చేసుకోండి. రైతులు, మహిళలకు, విద్యార్థులకు, వృద్ధులకు, ఉద్యోగులకు.. అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోండి అని రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సూచించారు.

## మరాఠీ సాహిత్య సమ్మేళనంలో ఆసక్తికర ఘటన




చేయడంతో పాటు, తన చేతితో స్వయంగా గ్లాసులో నీళ్లు నింపి పవార్‌కు అందించారు. దీంతో అక్కడున్న వారంతా చప్పట్లతో హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ పాల్గొన్నారు. మరాఠి భాషకు కొన్ని నెలల క్రితం కేంద్రం శాస్త్రీయ భాష హోదా కల్పించింది. ఈ నేపథ్యంలో దాదాపు 71 ఏళ్ల తర్వాత దిల్లీ వేదికగా రెండోసారి ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. తొలిసారి జవహర్‌లాల్ నెహ్రూ దిల్లీలో మరాఠా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా శరద్ పవార్.. మోదీని ప్రశంసించారు. కార్యక్రమానికి ఆహ్వానించినప్పుడు వెంటనే కాదనకుండా అంగీకరించారని తెలిపారు. మరాఠీకి ఉన్నత భాష హోదా ఇవ్వడంలో ప్రధాని మోదీ పాత్ర కీలకం అంటూ కొనియాడారు. తన ప్రసంగం ముగించుకుని వచ్చి కుర్చీలో కూర్చొనే క్రమంలో ఈ అరుదైన సన్నివేశం చోటుచేసుకుంది.

# మహిళల రక్షణ విషయంలో రాజీపడరాదు

అమరావతి,ఫిబ్రవరి21 మహిళల రక్షణ విషయంలో పోలీసులు కఠిన వైఖరి అవలంబించాలని ఏపీ హోం మంత్రి అనిత ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర పోలీస్ ఉన్న తాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహి చారు. మహిళల రక్షణ విషయంలో కూటమి ప్రభుత్వం స్పష్టమైన వైఖరి కలిగి ఉందని.. విద్య, సాధికారత, భద్రత విషయంలో రాజీ ఉండదన్నారు. మహిళల రక్షణ కోసం హెల్ప్ డెస్కుల ఏర్పాటు, అవసరమైన సిబ్బంది ఏర్పాటుపై చర్చించారు. 'సురక్ష' పేరుతో ప్రత్యేక యాప్ రూపకల్పనపై కీలక సూచనలు చేశారు.. ఏదేమైనా మహిళల రక్షణ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడద్దని స్పష్టం చేశారు.. మహిళల రక్షణ కోసం స్పెషల్ వింగ్ ఏర్పాటు చేసి.. అవసరమైన సిబ్బంది ఏర్పాటు, వారికి ట్రైనింగ్ ఇవ్వాలని ఆదేశించారు. యాప్ రూపకల్పన మహిళా దినోత్సవమైన మార్చి 8 నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.. మహిళలు, చిన్నారుల రక్షణ కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. పోక్సో కేసుల్లో నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా ఛార్జిషీట్‌లు పకడ్బందీగా తయారు చేయాలని సూచించారు. ప్రతి జిల్లాలో సురక్ష టీమ్ లు పెట్టి 24 గంటలు నిఘా ఉంచాలని ఆదేశించారు. 112, 181, 1098 వంటి హెల్ప్ లైన్లపై ప్రజల్లో అవగాహన పెంచేలా చర్యలు తీసుకోవాలని.. ఫ్రెండ్లీ పోలీసింగ్ తో ప్రజలకు దగ్గరై.. నేరాలు తగ్గించాలని సూచించారు.. రాష్ట్రవ్యాప్తంగా నేరాలు జరిగే ఆస్కారమున్న ప్రతి ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు, నిఘా పెంపు వంటి చర్యలు చేపట్టాలని.. అదే సమయంలో టెక్నాలజీని ఉపయోగించుకొని డ్రోన్ల వినియోగం కూడా పెంచాలన్నారు. సోషల్ మీడియాలో అసభ్య



పదజాలంతో మహిళలను దూషిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. దానిపై యువతలో అవగాహన పెంచే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళల రక్షణ కోసం పోలీస్ కాల్ సెంటర్ ఏర్పాటు చేసి 24 గంటలు డీఎస్పీ స్థాయి అధికారులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

## భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలి

హైదరాబాద్,ఫిబ్రవరి21: మేడిగడ్డ బ్యారేజీ కుంగిన వ్యవహారంలో భారాస అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. రాజలింగ మూర్తి ఫిర్యాదు మేరకు భూపాలపల్లి కోర్టు విచారణకు స్వీకరించి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. భూపాలపల్లి జిల్లా కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలని కోరుతూ కేసీఆర్, హరీశ్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. విచారణ సందర్భంగా కేసీఆర్, హరీశ్‌రావు తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ జిల్లా కోర్టుకు విచారణార్హత లేకున్నా ఉత్తర్వులు జారీచేసినట్లు చెప్పారు. భూపాలపల్లి జిల్లా కోర్టులో ఫిర్యాదు చేసిన రాజలింగమూర్తి మృతి చెందినట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మీడియా ద్వారా తనకు ఈ విషయం తెలిసిందని న్యాయమూర్తి చెప్పారు. ఫిర్యాదు చేసిన వ్యక్తి మృతిచెందితే ఈ పిటిషన్‌పై ఎలా విచారణ చేపడతామని ప్రశ్నించారు. ఫిర్యాదుదారు మృతి చెందినా విచారణ కొనసాగించాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోరారు. ఈ మేరకు సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులు ఉన్నాయన్నారు. వాదనలు వినిపించేందుకు గడువు ఇవ్వాలని కోరారు. అనంతరం తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేశారు.

## ఒక్కరోజు కూడా కాలేదు... అప్పుడే విమర్శలా

న్యూఢిల్లీ,ఫిబ్రవరి2 భాజపా ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చలేదంటూ దిల్లీ మాజీ సీఎం ఆతిశీ చేసిన విమర్శలను కొత్త సీఎం రేఖా గుప్తా తిప్పికొట్టారు. ఒక్కరోజుకే విమర్శలు చేయడం దారుణమని అన్నారు. కాంగ్రెస్ 15 ఏళ్లు, ఆప్ 13 ఏళ్లు దిల్లీని పాలించాయి. ఇన్నేళ్లపాటు మీరేం చేశారో చూసుకోకుండా.. అధికారంలోకి వచ్చి ఒక్కరోజు కూడా కానీ మాపై విమర్శలు చేస్తారా.

. మొదటిరోజే మేం క్యాబినెట్ సమావేశం జరిపాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆయుష్మాన్ భారత్ యోజనను అందుబాటులోకి తీసుకువచ్చాం. దాంతో ప్రజలకు రూ.10లక్షల మేర వైద్యసహాయం అందనుంది.

## అధికార మహాయుతి కూటమిలో విభేదాలు

ముంబై,ఫిబ్రవరి21 మహారాష్ట్రలోని అధికార మహాయుతి కూటమిలో విభేదాలు తీవ్రమయ్యాయని ఊహాగానాలు వినిపిస్తున్న వేళ డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే కీలక వ్యాఖ్యలు చేశారు. తనను తేలిగ్గా తీసుకోవద్దని హెచ్చరించారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ సమావేశాలకు ఇటీవల దూరంగా ఉంటున్న శిందే.. 2022లో ప్రభుత్వాన్ని పడగొట్టిన విషయాన్ని తాజాగా మరోసారి ప్రస్తావించారు.

## ఒక్కరోజు కూడా కాలేదు... అప్పుడే విమర్శలా

న్యూఢిల్లీ,ఫిబ్రవరి21: భాజపా ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చలేదంటూ దిల్లీ మాజీ సీఎం ఆతిశీ చేసిన విమర్శలను కొత్త సీఎం రేఖా గుప్తా తిప్పికొట్టారు. ఒక్కరోజుకే విమర్శలు చేయడం దారుణమని అన్నారు. కాంగ్రెస్ 15 ఏళ్లు, ఆప్ 13 ఏళ్లు దిల్లీని పాలించాయి. ఇన్నేళ్లపాటు మీరేం చేశారో చూసుకోకుండా.. అధికారంలోకి వచ్చి ఒక్కరోజు కూడా కానీ మాపై విమర్శలు చేస్తారా.. మొదటిరోజే మేం క్యాబినెట్ సమావేశం జరిపాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆయుష్మాన్ భారత్ యోజనను అందుబాటులోకి తీసుకువచ్చాం. దాంతో ప్రజలకు రూ.10లక్షల మేర వైద్యసహాయం అందనుంది.
ఈ పథకాన్ని ఆప్ అమలు చేయలేదు. మమ్మల్ని ప్రశ్నించే హక్కు వారికి లేదు. ప్రధాని మోదీ నాయకత్వంలో దిల్లీ తన హక్కులన్నీ పొందుతుంది. ముందు మీరు మీ పార్టీ గురించి చూసుకోండి. ఎంతోమంది మీ పార్టీని వీడాలని చూస్తున్నారు. కాగ్ రిపోర్ట్‌ను అసెంబ్లీలో పెడితే అందరి జాతకాలు బయటపడతాయని ఆందోళన చెందుతున్నారని రేఖ దుయ్యబట్టారు. దిల్లీలో మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థికసాయం అందించే పథకాన్ని మొదటి క్యాబినెట్ సమావేశంలో ఆమోదిస్తామని భాజపా హామీ ఇచ్చిందని, కానీ మొదటిరోజే దానిని ఉల్లంఘించిందని ఆతిశీ విమర్శించారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
శనివారం 22 ఫిబ్రవరి 2025

## స్మార్ట్ మీటర్ల ముప్పు పొంచే ఉంది

### మండిపడుతున్న లెఫ్ట్ పార్టీల నేతలు

విజయవాడ,ఫిబ్రవరి21ఒక్కోసారి విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గుల వల్ల గృహోపకరణాలు పాడైపోతున్నాయి. అనధికార విద్యుత్ కోతలపై వినియోగదారులు విద్యుత్ కార్యాలయాలకు, ఫీజ్ కాల్ ఆఫీసుకు ఫోన్‌చేసినా సరైన సమాధానం రావడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోజూ 2 నుంచి 3 గంటలపాటు విద్యుత్ కోతలు విధిస్తున్నారు.పగలు, రాత్రి అనే తేడా లేకుండా అనధికార విద్యుత్ కోతను విధిస్తున్నారు. పగటిపూట నాలుగైదు దఫాలే కాకుండా రాత్రి కూడా గంటలపాటు విద్యుత్ కోత ఉంటోందని ప్రజలు వాపోతున్నారు. పేదలకు విద్యుత్ సబ్సిడీ ఎత్తివేయాలనే దుర్మార్గపు కుట్ర ఇందులో దాగి వుందని లెఫ్ట్ పార్టీలు ఆరోపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వంతో జరిగిన ఒప్పందం మేరకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పంపులకు విద్యుత్ మీటర్లు ఇప్పటికే రాష్ట్రమంతా బిగిస్తున్నా...టిడిపి వచ్చాక దీనిపై స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు.వ్యవసాయానికి ఉచిత విద్యుత్ రాబోయే కాలంలో ఉండదు. రాష్ట్ర ప్రభుత్వం మీటర్లు బిగించినా ప్రభుత్వమే విద్యుత్ ఛార్జీలు భరిస్తుందనే మాటలు ఎంతో కాలం చెల్లవు. విద్యుత్ ఉత్పత్తి చేసే జెన్‌కోలు, డిస్కంల ప్రయివేటీకరణ జరిగితే దాని దుష్ఫలితాలు తీవ్రంగా

ఉంటాయని లెఫ్ట్ నేతలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ప్రయివేటీకరణ విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇదిలావుంటే నెల్లూరు జిల్లాలోని శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ అత్యాధునికమైన సూపర్ క్రిటికల్ సాంకేతిక నైపుణ్యంతో నడుస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని జెన్‌కో సంస్థ ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేస్తున్నది. మరో 800 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో యూనిట్-3 నిర్మాణం 90 శాతం పూర్తి అయ్యింది. దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్‌కు నష్టాలు వస్తున్నాయనే పేరుతో ప్రయివేటుకు అప్పగించాలనడం దారుణం అని ప్రజలు, విపక్షాలు విమర్శిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బొగ్గు కొరతను సృష్టించి నష్టాలు వస్తున్నాయని నెపం వేస్తున్నదని టిడిపి ఆరోపిస్తోంది. ప్రభుత్వం తరపున డిస్కంలు ఇచ్చే ఆర్డర్‌ను బట్టి విద్యుత్ ఉత్పత్తి చేయాలి. ప్రైవేటీకరణ కారణంగా ప్రజలపై రాబోయే కాలంలో భారాలు తీవ్రంగా పడతాయని విమర్శలు ఉన్నాయి.గ్రామీణ ప్రాంతాల్లో గతంలో పంచాయతీలకోసం కొనుగోలు చేసిన మోటర్లు, పంపుసెట్లు మాయం చేశారని.... వీటిని రికవరీ చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడంలో అధికారులు చాలా నిర్లక్ష్యం చూపుతున్నారన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు సకాలంలో మరమ్మతులు చేయకపోవడంతో రైతులు పంటలను నష్టపోవాల్సి వస్తోందన్నారు.

## వలసలు నివారించి ఉపాధి కల్పించాలి

### గ్రామాలకు దూరంగా ఇళ్ల నిర్మాణం తగదు

చిత్తూరు,ఫిబ్రవరి21వలసల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదని వామపక్షాలు మండపడుతున్నాయి. కాలనీల పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీలను ఊరికి దూరంగా పంపడం అన్యాయమంటూ

పలువురు ప్రజాప్రతినిధులు అధికారుల తీరుపై అగ్రహం వ్యక్తం చేశారు. కరువు కారణంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లారని... ప్రస్తుతం వృద్ధులు, విద్యార్థులు మాత్రమే ఇళ్ల వద్ద మిగిలారని పలువురు నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంతటి దారుణ పరిస్థితులు నెలకొన్నా ఉపాధి కల్పనకు అధికారులు చర్యలు తీసుకోక పోవడం బాధాకరమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అడవుల్లో, చెరువుల్లో స్థలాలు చూపుతున్నారని... అలాంటి చోట్ల వారెలా కాపురం చేస్తారని అధికారులను నిలదీశారు.ఎస్సీ, ఎస్టీ, బీసీలను ఊళ్లకు దూరంగా పంపడం అన్యాయ మన్నారు. గ్రామానికి కనీసం 20 నుంచి 30మంది దాకా అర్హులున్నా... కేవలం ఐదారు మందిని మాత్రమే అర్హుల జాబితాలో చేరుస్తున్నారని అన్నారు. స్థలాల కేటాయింపు, అర్హుల ఎంపిక విషయంలో అధికారుల తీరు కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో రచ్చలు జరుగుతున్నాయన్నారు.

## శ్రీకాళహస్తిలో శివరాత్రి ఏర్పాట్లు

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి21 శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొలువుదీరిన వాయులింగేశ్వరుడు మహా శివరాత్రి ఉత్సవాలు త్వరలో ప్రారంభంకానున్నాయి. ఇందుకు అనుగుణంగా ఆలయ అధికారులు జోరుగా ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీకాళహస్తిలో శివరాత్రి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని చలువపందిళ్లు, మంచినీటి సరఫరాకు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీనికితోడు స్వామి దర్శనానికి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు. ఇదిలావుంటే భక్తుల పాలిట భూకైలాసంగా విరాజిల్లే శ్రీకాళహస్తీశ్వరాలయంలో బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయం లోపల, ఆవరణలో కళాకారులు తీర్చిదిద్దిన రంగవల్లులు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఇక్కడే శ్రీకాళహస్తి క్షేత్ర విశిష్టతను ప్రతిబింబించే చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఆలయంలోని పలు ప్రదేశాలను కూలీలు నీటితో శుభ్రం చేస్తున్నారు. రాతిస్తంభాలపై పడిన ధూళిని ప్రత్యేక యంత్రాలతో తొలగిస్తున్నారు. ఉత్సవాలకు వివిధప్రాంతాల నుంచి తరలి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా ఆలయ ప్రాంగణంలో అధికారులు చలువ పందిళ్లు ఏర్పాటు చేయనున్నారు.

## చెట్లు నరకితే కఠిన చర్యలు

నిజామాబాద్,ఫిబ్రవరి21: మొక్కల పెంపకంలో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా అటవీ అధికారులు అన్నారు. అక్రమంగా చెట్లను నరికే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కోతుల బెడద పేరుతో చెట్లను నరుకుతున్నారని అన్నారు. ఇలా చేయడం వల్ల గ్రామాల్లో పచ్చదనం కరువవుతుందన్నారు. చివరకు పీల్చడానికి గాలికూడా దక్కదని అన్నారు. ఎవరైనా అనుమతి లేకుండా చెట్లను నరికినా, దొంగకర్ర ఎగుమతి చేసినా తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. మానవాళికి ప్రాణవాయువును అందించే చెట్ల సంరక్షణ పౌరుల సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. మొక్కల నర్సరీల్లో ఎండాకాలం వాటిని కాపాడడానికి అటవీ శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను ఎండల నుంచి కాపాడటానికి సన్నాహాలు చేస్తున్నారు.

# కేంద్ర వ్యవసాయ మంత్రితో మిర్చి సమస్యలు

- మిర్చికి రూ.11,600 పైగా మద్దతు ధర ఇవ్వాలి
- ఎగుమతులకు అనుగుణంగా అవకాశాలు
- అంతర్జాతీయంగా మిర్చికి మార్కెట్ కల్పించాలి
- శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో రామ్మోహన్ నాయుడు చర్చలు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21 ఏపీలోని మిర్చి రైతులను ఆదుకోవాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరామని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. మిర్చికి రూ.11,600 పైగా మద్దతు ధర ఇవ్వాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేశామన్నారు. దిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కీలక సమావేశం అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. మిర్చి ఎగుమతులు, ఏపీ మిర్చికి అంతర్జాతీయ మార్కెట్ కల్పించే అంశంపై భేటీలో చర్చించామని అన్నారు. సమస్య చెప్పిన వెంటనే కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ స్పందించారు. ఎగుమతిదారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. మార్కెట్ ధర, ఉత్పత్తి ఖర్చుకు మధ్య తేడా పరిశీలిస్తామన్నారు. ఏపీలో మిర్చి రైతులు కష్టాల్లో ఉన్నారని చెప్పాం. రాయలసీమ, గుంటూరు, పల్నాడు జిల్లాల మిర్చి రైతులకు లబ్ది కలిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని రామ్మోహన్ నాయుడు తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజ్ఞప్తితో ఏపీ మిర్చి రైతుల సమస్యలపై కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి చర్యలు చేపట్టినట్లు రామ్మోహన్ నాయుడు తెలిపారు. మిర్చి రైతుల సమస్యలను సీఎం చంద్రబాబు కేంద్రం దృష్టికి తీసుకెళ్లారని, మిర్చి ఎగుమతులు పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. మిర్చి రైతుల సమస్యలపై శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సుదీర్ఘ సమావేశం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు సమావేశంలో పాల్గొన్నారని తెలిపారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా రైతులను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. మిర్చి ఉత్పత్తి వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం లెక్కిస్తే రూ. 11,600 వచ్చిందని.. అంతకంటే ఎక్కువ మొత్తంలో రైతులకు అందేలా చర్యలు తీసుకుంటు న్నారని వెల్లడించారు. గతంలో మాదిరిగా ఇప్పుడు మిర్చి ఎగుమతులు జరగడం లేదన్నారు. మిర్చి ఎగుమతులు పెంచడం గురించి కూడా ఇవాళ్టి సమావేశంలో చర్చించామన్నారు. రాష్ట్రంలో మిర్చి రైతులు, ఎగుమతిదారులతో సదస్సు పెట్టాలని నిర్ణయించామని తెలిపారు. సదస్సు ద్వారా వచ్చిన సలహాలు, సూచనల ఆధారంగా మిర్చి ఎగుమతులు పెంచడంపై దృష్టి పెడతామన్నారు. మిర్చి రైతుల ఆదాయం ఎలా పెంచాలన్నదే అందరం ఆలోచిస్తున్నామని చెప్పారు. చంద్రబాబు నాయుడు నేరుగా ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తెచ్చారన్నారు. రైతుల కష్టం తెలిసిన వ్యక్తి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అని.. నిన్న ఢిల్లీలో లేనప్పటికీ మధ్యప్రదేశ్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏపీ సీఎంతో మాట్లాడారని తెలిపారు. ఈరోజు ఢిల్లీ వచ్చిన వెంటనే అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించారన్నారు.

మార్కెట్ రేటుకు, రైతుల పెట్టుబడి వ్యయానికి మధ్య ఉన్న గ్యాప్‌ను కేంద్రం నుంచి నిధులు తెచ్చి ఆదుకోవాలని చూస్తున్నామన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని రూ. 11,600 కంటే ఎక్కువగా నిర్ణయించాలని ఐసీఏఆర్‌ను కోరినట్లు చెప్పారు. మిర్చి ఎక్స్‌పోర్ట్స్ గతంలో జరిగినట్టు ఇప్పుడు జరగడం లేదని అన్నారు. మిర్చి పంట సేకరణను అత్యవసరంగా చేయిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. మార్కెట్ ఇంటర్వెన్షన్స్ స్కీం కింద 75? వరకు పొడిగిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారన్నారు. ఏపీలో మిర్చికి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద క్వింటాల్‌కు 11600 లేదా ఉత్పత్తి వ్యయం జోడించి రూ.12,000

పైచిలుకు ధరను అందించాలని అడిగామన్నారు. ధర విషయంలో ఐసీఏఆర్ అధికారులకు కేంద్రమంత్రి ఆదేశాలిచ్చారని.. ఎగుమతులను స్థిరీకరించే అంశంపైన సమావేశంలో చర్చకు వచ్చిందన్నారు. ఎగుమతుల సమస్యను పరిష్కరించడానికి ఎగుమతి దారులతో సమావేశం కావాలని నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. మిర్చి రైతుల విషయంలో వీలైనంత త్వరగా కేంద్రం నిర్ణయం తీసుకోవాలని కోరామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## ఆ రెండు కేసులూ కొట్టేయండి

### హైకోర్టులో కెటిఆర్ రెండు వేర్వేరు పిటిషన్లు




హైదరాబాద్,ఫిబ్రవరి21 భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హైకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. బంజారాహిల్స్, ముషీరాబాద్ పీఎస్‌లలో నమోదైన కేసులు కొట్టేయాలని కోరారు. సీఎం రేవంత్‌ను అవమానించారంటూ కాంగ్రెస్ కార్యకర్త ఫిర్యాదుతో బంజారాహిల్స్ లో కేసు నమోదైంది. బిల్డర్లు, కాంట్రాక్టర్ల వద్ద సీఎం రూ.2500 కోట్లు తీసుకున్నట్లు కేటీఆర్ ఆరోపణలు చేశారంటూ కాంగ్రెస్ కార్యకర్త బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎన్నికల ప్రచారంలో బాణసంచా కాల్చినందుకు ముషీరాబాద్ పీఎస్‌లో కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యే ముఠాగోపాల్‌పై పోలీసులు మరో కేసు నమోదు చేశారు.

ఈ రెండు కేసులను కొట్టివేయాలని కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఎలాంటి కారణాలు లేకుండా పోలీసులు కేసులు నమోదు చేశారని పిటిషన్‌లో ఆయన పేర్కొన్నారు. సీఎంను దురుద్దేశ పూర్వకంగా అవమానించలేదని.. తన వ్యాఖ్యలతో శాంతిభద్రతలకు ఎలాంటి భంగం వాటిల్లలేదన్నారు. ఈ పిటిషన్లపై తదుపరి విచారణను హైకోర్టు మార్చి 18కి వాయిదా వేసింది.

## మాతృభాష ఔన్నత్యాన్ని తెలియచేయాలి

నిడదవోలు,ఫిబ్రవరి21 విద్యార్థుల్లో మాతృభాషపై అనురక్తిని పెంపొందించేందుకు కృషి చేయాలని అధ్యాపకులకు మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ మంత్రి కందుల దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు. అరతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా తెలుగు భాష గొప్పతనాన్ని వివరించిన మంత్రి మాతృభాష పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. తెలుగు భాష కోసం కృషి చేసిన గొప్ప సాహితీ వేత్తల శ్రమను నేటి తరానికి తెలిపే బాధ్యతను తీసుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఉపాధ్యాయులను కోరారు. శుక్రవారం నిడదవోలు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు వెళ్లిన మంత్రి కందుల దుర్గేష్ అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ తెలుగు భాష గొప్పతనాన్ని వివరించారు. శ్రీకృష్ణదేవరాయలుతో సహా తెలుగు భాష గొప్పతనాన్ని విశ్వవినువీధుల్లో విహరింపజేసిన అనేక మంది మహానుభావులను మంత్రి దుర్గేష్ స్మరించుకున్నారు. ఈ క్రమంలో వారి స్ఫూర్తిని కొనసాగిస్తూ మాతృభాషపై విద్యార్థుల్లో అనురక్తిని పెంపొందించేందుకు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆంగ్లంతో పాటు మాతృభాష అవసరాన్ని విద్యార్థులకు తెలపాలని సూచించారు. తమిళనాడు తరహాలో తెలుగువారు సైతం మాతృభాష కోసం దోహదపడాలన్నారు. మాతృభాష పరిరక్షణ కోసం

తెలుగు భాష వ్యాప్తికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తెలుగు భాషా సాంస్కృతిక వికాసం కోసం సహకరించేందుకు సాంస్కృతిక శాఖ మంత్రిగా తానున్నానని తెలిపారు. తెలుగు భాష అంతరిస్తే తెలుగుజాతి అంతరిస్తుందని తెలుపుతూ మాతృభాష అభివృద్ధికి, ఔన్నత్యానికి పాటుపడాలన్నారు.

## నీళ్లదోపిడీపై కేంద్రాన్ని, చంద్రబాబును నిలదీయండి

### - తెలంగాణకు ద్రోహం చేసిందే మీరంతా

### -కృష్ణాజలాల వివాదంపై బిఆర్ఎస్ నేతల విమర్శలు



హైదరాబాద్,ఫిబ్రవరి 21 నీటి దోపిడీ బీఆర్ఎస్ నేతలపై విమర్శలు చేయడం మానేసి కేంద్రం, చంద్రబాబును ప్రశ్నించాలని కాంగ్రెస్‌పై బిఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పించారు. తెలంగాణకు ఏమైనా ద్రోహం జరిగిందంటే దానికి కాంగ్రెస్ పార్టీ, బీజేపీ,చంద్రబాబు నాయుడు, ఆయన శిష్యుడు రేవంత్ రెడ్డి బాధ్యులని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అవినీతి గురించి ప్రజలే మాట్లాడుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ దాచిపెట్టుకున్న కృష్ణా నీళ్లను ఏపీ ఎత్తుకెళ్తున్నా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తున్నది. ఏపీ నీటి దోపిడీతో తెలంగాణలో సాగు, తాగు నీళ్లకు కటకట ఏర్పడే పరిస్థితి ఉందని చెప్పారు. తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని చెప్పారు. నీళ్లలో నిప్పులు పుట్టించి ఉద్యమం నడిపిన పార్టీ తమదన్నారు. తెలంగాణపై అన్ని విషయాల్లో పరిశోధించిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. నీటి వాటాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీస సోయి లేదని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యేలు గ్యాదరి కిశోర్, బొల్ల మల్లయ్య యాదవ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కృష్ణా నీళ్ల దోపిడీ జరుగుతున్నదని, అడ్డుకోవాలని హరీశ్ రావు సలహా ఇచ్చారన్నారు. శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టుల్లో వాటాకు మించి ఏపీ నీళ్లు తీసుకెళ్తున్నదని చెప్పారు. సాగర్ ఎడమ కాలువ కింద సాగు, తాగు నీటికి ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. మన హక్కుగా ఉన్న 123 టీఎంసీల గురించి మాట్లాడాలన్నారు. నీటి విషయంలో మంత్రులు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా మంత్రి ఉత్తమ్ కుమార్ చెత్త మాటలు మాట్లాడారు. ఉత్తమ్‌వి ఉత్తరకుమార మాటలు. రాష్ట్రానికి పొంచి ఉన్న ప్రమాదం గురించి మాట్లాడితే కాంగ్రెస్ నేతలు రాజకీయాలు మాట్లాడుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ, తెలంగాణలోనూ అన్యాయం చేసింది కాంగ్రెస్, బీజేపీలే. తెలంగాణకు సరైన నీటి వాటా దక్కకపోవడానికి చంద్రబాబు, రేవంత్ రెడ్డి, కాంగ్రెస్, బీజేపీలే కారణం. ఉత్తమ్ కుమార్ ఎవరో రాసిచ్చింది చదివారు. రేవంత్ రెడ్డి తిట్లతో సీఎం అయ్యారు. తాను కూడా అదే భాషతో మాట్లాడితే ముఖ్యమంత్రి అవుతానని ఉత్తమ్ అనుకుంటున్నారేమో.

పదేండ్ల కేసీఆర్ పాలనలోసాగు తాగు నీళ్లకు ఎలాంటి కష్టం రాలేదు. రేవంత్ రెడ్డి మాట్లాడిన చెత్తనే కేసీఆర్ మీద ఉత్తమ్ మాట్లాడుతున్నారు. ఆయన మాట్లాడాల్సింది కేంద్రం మీద. పక్క రాష్ట్రం చంద్రబాబు మీద, ఏపీలో ప్రాజెక్టుల మీద. ప్రాజెక్టుల విషయంలో జగన్, చంద్రబాబు ఒకే వైఖరితో ఉన్నారు. తెలంగాణలో మాత్రం కేసీఆర్ ప్రాజెక్టులు కడుతుంటే కాంగ్రెస్ నేతలు కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకున్నారు. పోతిరెడ్డిపాడు ను వ్యతిరేకించి ఆనాడు మా పార్టీ వైఎస్ కేబినెట్ నుంచి బయటకు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు యస్.శ్రావణ్ కుమార్.



గోపాలపేట,ఫిబ్రవరి 21 :గోపాలపేట మండలం బుద్దారం గ్రామానికి చెందిన కావలి బాలకిష్టయ్య (50) మరణించడంతో ఈ రోజు బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు యస్.శ్రావణ్ కుమార్ వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించి, మానవతా దృక్పథంతో 2000/-,రెండు వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. పరామర్శించిన వారిలో కావలి కృష్ణయ్య, ఏషమోని శేఖర్,చిక్కొండ్ర లక్ష్మయ్య,రాచాల శ్రీనివాసులు గౌడ్,మాసయ్య, రాములు, దామోదర్ తదితరులు ఉన్నారు.సహాయం చేసిన బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు యస్.శ్రావణ్ కుమార్.గోపాలపేట మండలం బుద్దారం గ్రామానికి చెందిన కావలి బాలకిష్టయ్య (50) మరణించడంతో ఈ రోజు బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు యస్.శ్రావణ్ కుమార్ వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించి, మానవతా దృక్పథంతో 2000/-,రెండు వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. పరామర్శించిన వారిలో కావలి కృష్ణయ్య, ఏషమోని శేఖర్,చిక్కొండ్ర లక్ష్మయ్య,రాచాల శ్రీనివాసులు గౌడ్,మాసయ్య, రాములు, దామోదర్ తదితరులు ఉన్నారు.

## రామోజీ ఫిలిం సిటీలో పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాల సమస్యను పరిష్కరించాలని, రామోజీ కబ్జా చేసిన ఇండ్ల స్థలాలను పేదలకు ఇవ్వాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారిని కలిసిన సిపిఎం బృందం.



ఇబ్రహీంపట్నం. ఫిబ్రవరి 21

ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సామెల్, మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, పంది జగన్, మండల కమిటీ సభ్యులు ఆమనగంటి వెంకటేష్, సిహెచ్ నరసింహ, ఏ. నరసింహ, నాయకులు మాడుగుల కరుణాకర్ రెడ్డి, పి.యాదయ్య, జి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి వేడుకలో పాల్గొన్న కెవిపి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె జగన్



కల్వకుర్తి,ఫిబ్రవరి 21
కల్వకుర్తి పట్టణంలో నేరటి పరంజ్యోతి,కృష్ణవేణి దం పతుల కుమారుడు నేరటి మహేష్, ఝాన్సీ పెళ్లి వేడుకకు కెవిపిఎస్ నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె జగన్ పాల్గొన్నారు .పెళ్లి వేడుకలో పాల్గొని వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గుడిగానిపల్లి రాజు మాదిగ,నాగర్ కర్నూల్ జిల్లా ప్రజా నాట్యమండలి సహాయ కార్యదర్శి అంకూరి పరుశరామ్,ఊర్కొండ మండల కళాకారుల సంఘం అధ్యక్షులు ఎర్రసాయని పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ మధుషుదన చారి తో తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ నాయక్



హైదరాబాద్,ఫిబ్రవరి 21 :సికింద్రాబాద్ లో తెలంగాణ శాసన సభ మాజీ స్పీకర్ మధుసుదన చారి నీ తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ నాయక్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, ఈ సందర్భంగా తెలంగాణలోని విద్య వ్యవస్థ గురించి అదేవిదంగా విద్యార్థుల సమస్యలపై చర్చించడం జరిగింది,ఈ కార్యక్రమంలో టీ.ఎస్.ఎఫ్ రాష్ట్ర నాయకులు
తిరువెంగలయ్య,రాంబాబు,యాదగిరి,రాములు, తదితరులు పాల్గొన్నారు

## పెద్దవాగు ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులను పట్టుకున్న పోలీసులు



ఖమ్మం,ఫిబ్రవరి 22 ( సిరి సంపద ):అక్రమ ఇసుక తోలకాలు జరుపుతున్న వ్యక్తులపై కేసు నమోదు చేసిన ఘటన జూలూరుపాడు మండల పరిధిలో గల బేతాలపాడు గ్రామంలో జరిగినది వివరాల్లోకి వెళితే చింతల తండ గ్రామానికి చెందిన భూక్య రాందాస్ తండ్రి పేరు బిచ్చా అను అతను ఓ జెసిబి ని లీజుకు తీసుకొని బేతాళ పాడు పంచాయతీకి చెందిన ట్రాక్టర్ యజమానులకు ఎక్కువ మొత్తంలో డబ్బులు ఇస్తానని ఆశ చూపి ఐదు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను పంతులు తండా గ్రామ శివారులో గల పెద్ద వాగులో నుండి జెసిబి ద్వారా ట్రాక్టర్లలో నింపుతుండగా ఉదయం 5 గంటల సమయంలో ఒక జెసిబి ఐదు ట్రాక్టర్లను స్వాధీన పరుచుకుని జెసిబి బ్రోకర్ భూక్యరాందాస్, జెసిబి డ్రైవర్ పగడాల వేణు, ట్రాక్టర్ డ్రైవర్లైన దారావత్ రాందాస్ నునావత్ బీమా, గుగులోతు సంపత్, గుగులోతు సక్రు, ట్రాక్టర్ యజమానులైన బానోతు లక్ష్మణ్, బానోతు కసన, భానోత్ అనితలపై జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ బాదావత్ రవి కేసు నమోదు చేసినారు.

## శ్రీవారి భక్తులకు దళారుల బురిడీ

తిరుమల,ఫిబ్రవరి21( వీఐపీ బ్రేక్ దర్శనం కల్పిస్తామని.. రూ.300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శనానికి టిక్కెట్లు కొనుగోలు చేశామని చెబుతూ దళారులు శ్రీవారి భక్తులను బురిడీ కొట్టించారు. బ్రేక్ దర్శనం టికెట్లను ముందుగానే కొనుగోలు చేసినట్లు.. పుణెకు చెందిన భక్తుడు ప్రకాశ్, విష్ణువర్ధన్‌ను చంద్రలేఖ గోపాల్ అనే దళారి మోసం చేశాడు. బ్రేక్ దర్శన టిక్కెట్ల కోసం ప్రకాష్ వద్ద నుంచి రూ. 70 వేలు తీసుకున్నాడు. వారిని ఎమ్మెల్యే సిఫార్సుపై రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి దళారులు పంపారు. అయితే శ్రీవాణి టికెట్ల పేరుతో తమను మోసం చేశారని భక్తుడు ప్రకాష్ టీటీడీ విజిలెన్స్‌ను ఆశ్రయించాడు. విజిలేన్స్ అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. డైక్ టూర్స్ కార్పొరేషన్‌కు చెందిన చంద్రలేఖ గోపాల్, ట్రావెల్ ఏజెంట్ శరవణన్, శరత్‌లపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఢిల్లీ ఎన్నికల్లో బిజెపికి బి టీమ్‌లా కాంగ్రెస్

### రాహుల్‌కు గట్టిగా కౌంటర్ ఇచ్చిన మాయావతి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి21 కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి బీఎస్పీ నేత మాయావతి గట్టి కౌంటర్ ఇచ్చింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి బీ టీమ్‌లా కాంగ్రెస్ వ్యవహరించిందని, దాని వల్లే ఢిల్లీలో బీజేపీ గెలిచినట్లు మాయావతి పేర్కొన్నారు. అయితే ఎన్నికల సమయంలో.. ఇండియా కూటమికి బీఎస్పీ మద్దతు ఇవ్వలేదని, ఇది నిరుత్సాహానికి గురిచేసినట్లు ఇటీవల రాహుల్ గాంధీ పేర్కొన్నారు. బెహన్‌జీ తమతో కలిసి పనిచేస్తే, బీజేపీ నెగ్గేది కాదన్నారు. రాహుల్ చేసిన ఆరోపణలకు ఇవాళ మాయావతి కౌంటర్ ఇచ్చారు. తన ఎక్స్ అకౌంట్‌లో ఆమె పోస్టు చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి బీ టీమ్‌లా కాంగ్రెస్ పనిచేసిందన్న విషయం అందరికీ తెలుసు అని, దాని వల్లే బీజేపీ అధికారంలోకి వచ్చినట్లు ఆమె ఆ పోస్టులో పేర్కొన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ దారుణమైన పరిస్థితిలో ఉందని, కనీసం ఆ పార్టీ అభ్యర్థులకు చాలా చోట్ల డిపాజిట్ కూడా దక్కలేదని ఆమె తెలిపారు. ఇతరుల పట్ల వేలు పెట్టి చూపే ముందు, తన స్వంత వ్యవహారాల గురించి సమీక్ష చేసుకోవాలని కాంగ్రెస్ నేతకు మాయావతి సూచన చేశారు.ఢిల్లీలో ఏర్పడిన బీజేపీ సర్కారుకు ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడం పెను సవాల్‌గా మారనున్నట్లు మాయావతి ఆరోపించారు.

## జగన్ ఐ ప్యాక్ డ్రామాలను ప్రజలు నమ్మరు

విజయవాడ,ఫిబ్రవరి21:మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఐ ప్యాక్ డ్రామాలను ప్రజలు నమ్మరని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. అధికారంలో ఉండగా చేసిన తప్పులను ప్రశ్నిస్తామనే భయంతోనే జగన్ అసెంబ్లీకి రావడం లేదని విమర్శించారు. పోలీసులను బెదిరించే నీచ రాజకీయాలకు జగన్ తెర లేపారని మండిపడ్డారు. గుడివాడ టీడీపీ కార్యాలయంలో మంత్రి రవీంద్ర శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... దళిత సోదరుని కిడ్నాప్ చేస్తే కేసులు పెట్టరా? అని ప్రశ్నించారు. ప్రజలు గుడ్డలూడదీసి రోడ్డుమీద నిల్చోపెట్టిన... జగన్ ప్రవర్తనలో మార్పు రావడం లేదని ఆక్షేపించారు. జగన్ ఏం మాట్లాడుతున్నాడో ఎవరికి అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. మిర్చి రైతుల సమస్యలపై కేంద్ర మంత్రితో సీఎం చంద్రబాబు మాట్లాడారని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉందని అధికారులు చెప్పిన... రాజకీయ స్వార్థానికే జగన్ మిర్చి యార్డ్‌కు వెళ్లారని అన్నారు. పెయిడ్ ఆర్టిస్టులను రైతులుగా నిలబెట్టి...

# విదేశాలతో పోలిస్తే పెట్రో ధరలు మనవద్దే తక్కువ





విజయవాడ,ఫిబ్రవరి21: పెట్రో ధరలపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హరదీప్ సింగ్ పూరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. అలాగే పెట్రోలియం రేట్లు మిగతా దేశాలతో పోలిస్తే భారత్‌లో తగ్గాయన్నారు.. విజయవాడలో కేంద్ర బ్జడెట్ అవగాహన సమావేశానికి హాజరైన ఆయన.. ముందుగా మీడియాతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారంలో కలిసానన్నారు.. ట్రంప్ తన మార్క్ చూపించాలనుకున్నా డున్నారు.. ఢిల్లీలో బీజేపీ సర్కార్ వచ్చింది.. బీహార్ లో కూడా గెలుస్తాం అని ధీమా వ్యక్తం చేశారు.. అయితే, కాంగ్రెస్ నేతల కామెంట్లపై స్పందించాల్సిన అవసరం లేదని హరదీప్ సింగ్ పూరి అన్నారు. 2022లో శ్రీకాకుళంలో నేచురల్ గ్యాస్ ప్రాజెక్టుకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు.. 2014 నుంచి మంచి నెట్‌వర్క్ ఏపీకి ఇచ్చాం.. శ్రీశైలం, సిహాచలం ఆలయాల అభివృద్ధికి ప్రసాద్ స్కీం కింద నిధులు ఇచ్చాం అని అన్నారు ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందజేస్తోందన్న ఆయన.. ఏపీకి డైనమిక్ సీఎం చంద్రబాబు ఉన్నారని ఉద్ఘాటించారు. ఆయన దూరదృష్టి, ముందుచూపుతో ఏపీని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. సీఎం, డిప్యూటీ సీఎం.. రాష్ట్ర ప్రజల క్షేమం, అభివృద్ధి కోసం వారు ఎంతో కష్ట పడుతున్నారని తెలిపారు. మోడీ 3.0లో ఇది పూర్తి బడ్జెట్.. 4వ అతి పెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదగనుంది.. భారత్ లో ఎయిర్‌పోర్టులు 75 నుంచి 150కి పెరిగాయి? భారత్ వినియోగించే క్రూడ్ ఆయిల్ రోజుకు 5.5 మిలియన్ బ్యారల్స్ కు పెరిగింది.. మోడీ సారథ్యంలో భారతదేశ వైభవం విశ్వ వ్యాప్తం అయ్యింది.. ప్రపంచ దేశాలు మన భారత్ వైపు చూస్తున్నాయి.. దేశ ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలతో పాటు, ఉచితంగా బియ్యం ఇస్తున్నాం.. ఏపీని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కేంద్రం సహకారం అందిస్తుందన్నారు.. ఇరిగేషన్ ప్రాజెక్టులు, రాజధాని, పోర్ట్ ల నిర్మాణం కోసం నిధులు కేటాయించారు.. ప్రధానమంత్రి మోదీ ఎయిమ్స్ మంగళగిరిని జాతికి అంకితం చేశారు.. స్మార్ట్ సిటీస్ మిషన్ కింద అమరావతి, కాకినాడ, తిరుపతి, విశాఖపట్నం ఎంపిక చేశారు. ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కింద 3 ఇండస్ట్రియల్ కారిడార్లను అభివృద్ధి చేస్తున్నారు.. పోలవరం నీటిపారుదల ప్రాజెక్టుకు నిధులు సమకూర్చి, త్వరితగతిన పూర్తి చేస్తాం.. దేశవ్యాప్తంగా పౌర/రక్షణ రంగంలో 85 కొత్త కేంద్రీయ విద్యాలయాల్లో 8 ఆంధ్రప్రదేశ్ లో ఉన్నాయి.. ఏపీలోని దగదర్తి, భోగాపురం, ఓర్వకల్లు (కర్నూలు) వద్ద గ్రీన్‌ఫిల్డ్ విమానాశ్రయాలను ఏర్పాటుకు ఆమోదం తెలిపాం.. తిరుపతి, విజయవాడలోని విమానాశ్రయాలను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా అభివృద్ధి చేస్తున్నాం.. ప్రధానమంత్రి మోడీ కడప విమానాశ్రయం కొత్త టెర్మినల్ భవనానికి శ్రీకారం చుట్టారు.. ఏపీలో 4,741 కి.మీ.కు పైగా జాతీయ రహదారులు నిర్మాణం చేశాం.. భారతమాల ప్రాజెక్ట్ కింద 5 గ్రీన్ ఫీల్డ్ కారిడార్లు నిర్మాణం.. భారతామాల పరియోజన దశ 1 కింద ఆంధ్రప్రదేశ్ లో 2,525 కి.మీ. జాతీయ రహదారి కారిడార్ల అభివృద్ధి. ఏపీలో 14,000 కోట్ల విలువైన బెంగళూరు- కడప-విజయవాడ ఎక్స్ ప్రెస్ హైవేలకు 14 ప్యాకేజీలకు శంకుస్థాపన చేశారు. 2024-25 కేంద్ర బ్జడెట్ లో రైల్వే రంగంలో మౌలిక సదుపాయాల కొరకు ఏపీకి రికార్డు స్థాయి కేటాయింపులు జరిగాయన్నారు. 2009-2014 నుండి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండింటికీ సగటు కేటాయింపు 886 కోట్లు.. 2024-25లో ఆంధప్రదేశ్ కు కేటాయింపు 11 రెట్లు అదనంగా 9,417 కోట్లు.. ఎర్రుపాలెం అమరావతి మీదుగా నంబూరు మధ్య 57 కి.మీ.ల కొత్త లైన్ నిర్మాణం 5 సంవత్సరాలలో పూర్తి అవుతుంది.. ఏపీ 100 శాతం విద్యుదీకరణ చేయబడింది. ఏపీలో 6 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి.. 2014 నుండి 743 రైల్వే ÷÷-లఓల్గ÷వర్లు మరియు అండర్ బ్రిడ్జిలు నిర్మించబడ్డాయి.. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఆంధప్రదేశ్‌లో 73 రైల్వే స్టేషన్లను పునరుద్ధరిస్తున్నారు.. విశాఖపట్నంలో రూ.2 లక్షల కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు ప్రధాని శ్రీకారం చుట్టారు.. ఎయిమ్స్ మంగళగిరిలో సౌకర్యాలు,సేవలను మరింత విస్తరించారు.. వైద్య పరికరాలు మరియు బల్క్ డ్రగ్స్ కోసం ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం కింద కాకినాడలో ప్రాజెక్టును ప్రారంభించారు .. అచ్యుతపురంలో ఇ÷ూఎ ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు. ఇలా బ్జడెట్ లో కేటాయింపులు చేసినవే కాకుండా అదనంగా ఏపీ అభివృద్ధికి కేంద్రం పూర్తి సహకారం అందిస్తుందన్నారు.

# తెలంగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపధ్యక్షుడిగా పాకాల శ్రీకాంత్ గౌడ్ నియామాకం



రాజన్న సిరిసిల్ల,ఫిబ్రవరి 21):రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలానికి చెందిన పాకాల శ్రీకాంత్ గౌడ్ ను బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామకం ఉత్తర్వులు రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ జారీ చేశారు.శ్రీకాంత్ మాట్లాడుతూ గత 8 సంవత్సరాలు గా బీసీ ఉద్యమంలో ఉంటూ బీసీ ల కోసం నిరంతరము పోరాడు తూ కింది స్థాయి నుంచి ఎన్నో పదవులు చేస్తూ మరియు బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా బీసీ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నా నాకు ఈరోజు బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించి నందుకు సంతోషము వ్యక్తం చేస్తు నా నియామకం కు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడీకి రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు బీసీ సంఘం జిల్లా లో బలోపేతం కు నా వంతు కృషి చేస్తు బీసీ సమస్యల పై పోరాటం చేస్తానని తెలిపారు


# కల్హేర్ మండలానికి నూతన 108 వాహనం ఏర్పాటు



సంగారెడ్డి,ఫిబ్రవరి 21 :నారాయణ ఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటరుకు 108 అంబుల ెన్స్ కొత్త వాహనాన్ని కేటాయిం చారు.ఈ మేరకు శుక్రవారం సిబ్బంది వాహనం పూజలు చేశారు. పాత వాహనం కాలం చెల్లినందున నూతన వాహనాన్ని ఏర్పాటు చేసినట్లు ఈఎంటి ఇంతియాజ్, నారాయణ తెలిపారు.గ్రామాల్లో అత్యవసర సేవలకు ఉపయోగపడుతున్న 108 అంబులెన్స్ కొత్త వాహనం ఇవ్వడంతో మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ మేరకు పిఎం జనార్ధన్,హుస్సేన్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఈనెల 26న ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు.

### ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ మధుసూదనరావు



రంగారెడ్డి ఫిబ్రవరి 21 ప్రతినిధిమహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రశాంతి హిల్స్ కాలనీ రోడ్ నెంబర్ 15 లో ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శివరాత్రి వేడుకలు జరిపేందుకు రంగం సిద్ధం చేసినట్లు ఆలయ చైర్మన్ మధుసూదన్ రావు తెలిపారు. ఆయన శుక్రవారంనాడు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఉదయం 5:30 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు స్వామివారికి అభిషేకాలు సాయంత్రం నాలుగు గంటల నుండి ఏడు గంటల వరకు తిరిగి అభిషేకాలు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం ఉంటుందని ఆలయ కమిటీ నిర్ణయించిన రుసుముల ప్రకారం భక్తులు శివ కళ్యాణం లో పాల్గొనవచ్చునని తెలిపారు. విరాళాలు కానుకలు చెల్లించదల్సిన భక్తులు ఆలయ కమిటీ వారిని సంప్రదించాలని తగిన రసీదు పొంది ఆలయ అభివృద్ధికి తమ తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. ఆర్థికంగా కానీ, ఇతరత్రా కానీ సహాయం చేయదలచిన వారు మొబైల్ నెంబర్ 8008277835 లో సంప్రదించవచ్చునని ఆయన కోరారు. శివరాత్రి సందర్భంగా భక్తులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని శివపార్వతుల కృపకు పాత్రులు కావాలని మధుసూదన్ రావు కోరారు.

# మట్టి కుండలో ఆహారంతింటేఆరోగ్యం భేష్



,మట్టి పాత్రను మర్చిపోయి రాతవెండి పాత్రలకు అలవాటు పడటం వల్ల అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నాం విద్యుత్ కుక్కర్లు, నాన్‌స్టిక్ ప్యాన్‌లు, స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రల ఆర్టిఫిషియల్ రోజులకి గుడ్‌బై చెబుతూ... మట్టి పాత్రల్లో వంట చేసుకొని ఆహా అని కొందరు అంటున్నారు

మన తాతల కాలమంతా మట్టి చుట్టే తిరిగింది. పంటల నుంచి వంటల దాకా...అంతా అప్పట్లో మట్టిని నమ్ముకునే జీవనం సాగించారు. అయితే కాలక్రమంలో మనిషి కొత్త 'పాత్ర'ల్లోకి మళ్లాడు. దాదాపుగా మట్టి పాత్రల్లో వంట అనేది మరిచిపోయాడు. అలాంటి పరిస్థితుల్లో మళ్లీ మట్టికి జీవం వచ్చింది. సహజమైన జీవన విధానం ద్వారా కలిగే లాభాలు అర్థం చేసుకున్న కొందరు ఆధునికులు మళ్లీ పాత రోజుల్ని గుర్తు చేస్తున్నారు.

మట్టి పాత్రలనగానే కుండలు తప్ప మరేం గుర్తుకు రావు. కానీ మారుతున్న ఆలోచనా ధోరణులకు అనుగుణంగా మట్టితో చేసిన అన్ని రకాల వంట పాత్రలు నగరంలో దొరుకుతున్నాయి. మట్టితో తయారు చేసిన కుక్కర్లు, కడాయిలు, ప్యాన్‌లు, జగ్గులు, గ్లాసులు, కప్‌లు.. ఇలా వంటింటి సామాన్లన్నీ ఇప్పుడు విరివిగా లభ్యమవుతున్నాయి. ఆన్‌లైన్‌లోనూ ఈ పాత్రల అమ్మకాలు జోరుగా సాగుతుండడం విశేషం. సిటీలో సహజ పద్ధతులంటే ఖర్చుతో కూడిన వ్యవహారమనే ఆలోచన ముందుగా కలుగుతుంది. అయితే వీటి విషయంలో ఇది సరికాదంటున్నారు గత పదేళ్లుగా మట్టి పాత్రల్లో వంట అలవాటైన హీరోయిన్ నయనతార. ఇలా తాను ఏ ఊరెళ్లినా అక్కడ తయారైన మట్టి పాత్రలు సేకరించడం తన హాబీ అంటున్నారామె.. ఇవేవీ ఖరీదైనవి కాదని చెబుతున్నారు. అలాగే వీటిలో చేసే వంట అందించే లాభాలతో పోలిస్తే.. ఆ ఖర్చు అసలు లెక్కలోకి రాదంటున్నారు.

మట్టి పాత్రలతో కాలుష్యం ఉత్పన్నం కాదు. మెటల్‌తో పోలిస్తే వీటిలో ఆహారం మెల్లిగా, సమంగా ఉడుకుతుంది. మట్టికి సహజంగా హీలింగ్ ఎనర్జీ ఉంటుంది. మన మూడ్‌ని దానంతట అదే మార్చే గుణం మట్టికి ఉందని పరిశోధనల్లో తేలింది. మనం డిప్రెస్‌డ్‌గా ఉన్నప్పుడు మట్టికి దగ్గరగా చేసే ఏ పనైనా మూడ్‌ని ఇట్టే మార్చేయటం గమనించొచ్చు. అంతెందుకు ఇప్పుడు ప్రకృతి వైద్య విధానాల్లోనూ మట్టి వినియోగం ప్రాధాన్యత తెలిసిందే. మట్టి పాత్రల్లో వంటే కాదు.. అందులో ఆహారం తినడం, కాఫీ తాగడం కూడా రుచిగా, కొత్తగా ఉంటుంది అంటున్నారు ఈ పాత్రలు అలవాటైన వాళ్లు. ఇప్పుడు మార్కెట్లో నల్ల, టెర్రకోట మట్టి పాత్రలు లభిస్తున్నాయి. వీటిలో క్షార గుణం ఉండటం వల్ల ఆహారానికి కొత్త, ఇంపైన రుచి వస్తుందంటారు .బొమ్మిడాయిల కూర రాత్రి మట్టి పాత్రలో వండి తర్వాత రోజూ తింటే ఆ రుచి చాలా గొప్పగా ఉంటుందని మాంసహారులు పేర్కొంటారు ఈ పాత్రల తయారీదారులు. వీటిలో పులుసు, పప్పు, మాంసాహారం ఇలా ఏది వండినా రుచి, వాసన రెట్టింపవుతుంది. పైగా నూనె ఎక్కువ వేయాల్సిన అవసరం లేదు.వీటి వాడకంలో కొంత జాగ్రత్త అవసరం. అలాగే ఈ పాత్రలను శుభ్రం చేయడానికి డిటర్జెంట్‌లు వాడకూడదు. నిమ్మకాయ, చింతపండు, వేడి నీళ్లు, కొబ్బరి పీచులతో క్లీన్ చేయాలి. పాత్రలు వేడిగా ఉన్నప్పుడు శుభ్రం చేసినా, ఆదరాబాదరాగా వాడిన పగిలి పోయే ప్రమాదం ఉంది.

# సంతానమే కాదు సమాజమే ముఖ్యం

### వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మాజీ చైర్మన్ వకుళాలాభరణం కృష్ణమోహన్ రావు




అక్కినేపల్లి పురుషోత్తమరావు

మన సంతానం కంటే సమాజమే ముఖ్యమని సమాజాహితంగా పని చేయడమే సామాజికవేత్తల పని అని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్రావు అన్నారు.గురువారం బొగ్గులకుంట లోని తెలంగాణ సారస్వత పరిషత్ దేవులపల్లి రామానుజ రావు హాలు లో "శ్రీ సుస్వారాలు మనం ఫౌండేషన్ ఇంటర్నేషనల్ ఆర్ట్స్ అండ్ కల్చరల్ ట్రస్ట్" ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అనంతరం సంగీత విభావరి ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన వకుళాభరణం కృష్ణమోహన్ రావు మాట్లాడుతూ, మనం ఫౌండేషన్ శ్రీ సుస్వారాలు రెండు సంస్థలు జోడు ఎడ్లు ప్రగతి పథంలో పురోగమించాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి మరొక అతిథిగా హాజరైన ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణులు సరస్వతి ఉపాసకులు దైవజశర్మ మాట్లాడుతూ డబ్బులు సంపాదించడంతో వచ్చే కీర్తి కంటే సంగీత సాహిత్యాలలో వచ్చే కీర్తి అద్భుతం అమోఘం అని అన్నారు . మనం ఫౌండేషన్ ఇంటర్నేషనల్ ఆర్ట్ అండ్ కల్చర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ కడప గండ్ల చక్రవర్తి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యాఖ్యాతగా ప్రఖ్యాత వ్యాఖ్యాత మనం ఫౌండేషన్ గౌరవ సలహాదారు మీట్ మీ ఏ బోర్డు ఓవర్సీస్ సర్వీసెస్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా చైర్మన్ ఉమెన్ పోర్టు" ధనలక్ష్మి "అద్భుత వ్యాఖ్యానాన్ని అందించి కార్యక్రమానికి వన్నె తెచ్చారు. ట్రస్ట్ చైర్మన్ మూర్తి శ్రీరామ్ మాట్లాడుతూ, కేవలం ప్రేక్షకులకు ఆనందం పంచడమే కాకుండా ఆ పన్నులను ఆదుకోవడమే లక్ష్యంగా శ్రీ "సుస్వరాలు మనం ఫౌండేషన్" సంయుక్త ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేసేందుకు ప్రణాళికలు రూపుదిద్దుకుంటున్నామని భవిష్యత్తులో అనాధలు, పేదలు నిరుపేదలు, వీధుల వెంట అడుక్కునే వారికి అండదండలు అందజేయడం కాకుండా దివ్యాంగులకు సేవ చేసేందుకు తమ సంస్థ కృషి చేస్తుందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేరెళ్ల మాల్యాద్రి కవిత విజ్ఞాన చేబ్రోలు శశి బాల విశ్రాంత ఎస్బిఐ అధికారి గాయని రాజ్యలక్ష్మి నటుడు నిర్మాత సామాజికవేత్త డాక్టర్ మూసా అలీ ఖాన్ శారద వరపుత్ర, డాక్టర్ చింతలపూడి త్రినాధరావు మా వర్కింగ్ ప్రెసిడెంట్ తెలుగు తమిళ్ హీరో డాక్టర్ కిరణ్ కుమార్ వంశీ టీవీ అధినేత వంశీకృష్ణ బానోతు రవీందర్ నాయక్ నటులు గాయకులు పిట్ల కొండలరావు ప్రముఖ వ్యాఖ్యాత ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

సభా కార్యక్రమానికి ముందు శుక్లాంబరధరం విష్ణు శశివర్ణం అనే పాటతో కార్యక్రమానికి శుభప్రదం చేశారు .అనంతరం మూర్తి శ్రీరామ్ పాడిన మా పాపాలు తొలగించు అనే పాట అర్చన కొండలరావు వెంకటాచలపతి వాస అనే పాట ప్రేక్షకులను అలరించింది. చిన్నారులు చేసిన మూషిక వాహన గురుబ్రహ్మ, అలరించాయి .మహారాష్ట్ర మైసూర్ నుండి విచ్చేసిన శివరంజని మూర్తి శ్రీరామ్ తో కలిసి నన్ను దోచుకుందువటే వన్నెల దొరసాని ప్రేక్షకులను దోచుకున్నారు. మూర్తి శ్రీరామ్ అర్చన కలిసి పాడిన ఆపోన్న నీడలా అందరినీ అలరించింది. అనంతరం మూర్తి శ్రీరామ్, చక్రవర్తి కార్యక్రమంలో పాల్గొన్నారు. అద్భుత సన్మానం చేసి వారికి షాలువతో సన్మానం చేయడమే కాక వ మెమెంటో ప్రధానం చేశారు.

# కెసిఆర్ అడుగుజాడల్లోనే రేవంత్ రెడ్డి ప్రయాణం

### 25 సంవత్సరాలు ఎమ్మెల్యేగా పనిచేసిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకుడు శ్రీ గుమ్మడి నరసయ్య దొరకని సీఎం అప్పాయింట్మెంట్?

రంగారెడ్డి ఫిబ్రవరి 21

ఆరు నెలల నుండి తమ ప్రాంత సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రం ముఖ్యమంత్రి కార్యాలయం చుట్టూ తిరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల దాటవేసే ధోరణినే నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవలంబిస్తున్నారని గుమ్మడి నరసయ్య ఆవేదన వ్యక్తం చేశారు. 25 సంవత్సరాల పై చిలుకు ఎమ్మెల్యేగా పనిచేసిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకుడు గుమ్మడి నరసయ్యకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ దొరకకపోవడం దురదృష్టకరం గుమ్మడి నరసయ్య ఆవేదన వ్యక్తం చేశారు అంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎన్టీఆర్ చంద్రబాబు నాయుడు రోశయ్య కిరణ్ కుమార్ రెడ్డి లాంటి వారు సమస్య ఉంటే నరసన్న వస్తాడని భుజం తడిమి సమస్య పరిష్కరించే దిశ వైపు ఆలోచించే వారిని అలాంటి ముఖ్యమంత్రులను చూసాం అంటే వారు నీతి నిజాయితీకి విలువ ఇచ్చిన ముఖ్యమంత్రులు కాబట్టి సమస్యలు పరిష్కరించకపోయినా కలిసి మాట్లాడి కనీసం తెలుసుకునే ప్రయత్నం చేసే వారిని, రాజకీయ నిబద్ధత తో ప్రజల తరఫున పెద్దన్నగా నిలబడి కొట్లాడే ఎర్ర జెండా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీలో పనిచేస్తున్న నరసన్న అని అనుకునే వారిని ఒక ప్రచారం ఉండేది.

అంతే కాదు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో రాష్ట్రం వచ్చేంతవరకు రాజీలేని పోరాటంలో భాగస్వామ్యం అయ్యారు గుమ్మడి నరసయ్య. నేడు వచ్చిన తెలంగాణలో నాడు టిఆర్ఎస్ నేడు రేవంత్ రెడ్డి ఇద్దరు ముఖ్యమంత్రులు ప్రజాస్వామ్యాన్ని కాపాడతామని ప్రజా పరిపాలన అంటూ బాధ్యతలు చేపట్టిన వారే కానీ నాడు కేసీఆర్ గద్దర్ అన్నను కొన్ని గంటల పాటు బయట కూర్చోబెడితే నేడు రేవంత్ రెడ్డి గుమ్మడి నరసయ్యను నెలల తరబడి కలవని పరిస్థితి ఇదేనా తెలంగాణ ఆశించింది? వీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల కోసం మండుటెండల్లో నిలబడతారు! అధికారం చేపట్టిన తర్వాత ఏసి రూముల్లోకి వెళ్ళగానే విలువలు లేని అహంకారంతో ఎవరిని కలవకుండా వారి స్వభావం మారిపోతుంది అని ఆవేదన వ్యక్తం అవుతుంది, ఇలాంటి ధోరణి కలిగిన వారు ఎవరు అధికారాన్ని నిలుపుకోలేక పోతారు! అహాన్ని ప్రదర్శించిన కేసీఆర్, ప్రజలతో నిర్మించబడ్డా అధికారాన్ని కోలిపోయారు ఈ సంగతి రేవంత్ రెడ్డి మరిస్తే రేపు రేవంత్ రెడ్డి గతి కూడా ఇదే అవుతుంది .తస్మాత్ జాగ్రత్త. ముఖ్యమంత్రి గారు అని ప్రజలు అంటున్నారు.

## సంపాదకీయం

# నేతల విద్యుత్ పాపాలు !

మసిపూసి మారేడుకాయ చందంగా ఇప్పుడు విద్యుత్ వ్యవస్థ తయారయ్యింది. పట్టణం, గ్రామాల్లో విద్యుత్ కోతలతో రైతులు, సామాన్య ప్రజానీకం నిత్యం కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉంది. అప్పుడే సమస్యలు తీరుతాయి. గత కెసిఆర్ ప్రభుత్వం నిరంతర విద్యుత్ పేరుతో ఊదరగొట్టింది. అప్పులు చేసి విద్యుత రంగాన్ని కుప్పచేసిన వారు ఇప్పుడు మొసలు కన్నీరు కారుస్తు న్నారు నిజానికి విద్యుత్ బిల్లులు,విద్యుత్ కోతలు ముందునుంచీ తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో వివిధ విద్యుత్ సమస్యలు వేధిస్తున్నాయి. గతంలో ప్రభుత్వాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోలేదు.లోపాలు బయటకు రాకుండా... లోపాల వార్తలను ప్రచురించ కుండా కట్టడి చేయించింది. ఇప్పుడేమో గతంలో అధికారంలో ఉన్న పార్టీ గగ్గోలు పెడుతున్నది. విద్యుత్ అందక ఆందోళనలు చేసిన రైతులు అప్పుడూ ఉన్నారు.. ఇప్పుడు కూడా ఉన్నారు. ఇప్పుడు అవే వార్తలను బలంగా ప్రచారం చేస్తున్న తీరు గత పాలకుల దుర్నీతిని తెలియ చేస్తోంది. తెలంగాణలో బెటర్‌మెంట్ ఛార్జీలతో షాక్‌లు ఇచ్చారు. విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచేశారు. ఇక ఎపిలో వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించడంతో పాటు..విద్యుత్ కోతలు ఆందోళనకు గురి చేస్తున్నాయి.. ఛార్జీల పెంపు ఇప్పటికే తడిసి మోపెడు చేశారు. తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పినా నష్టాలను తట్టుకోలేని విధంగా తయారు చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు ఆందోళన కలిగించేలా ఉన్నాయి. వినియోగదారులకు దిమ్మతిరిగేల బిల్లులు వస్తున్నాయి. ఒక్కసారిగా వేల రూపాయల విద్యుత్ బిల్లులు చూసి వినియోగదారులు షాక్‌కు గురవుతున్నారు. కోలుకోలేని విధంగా విద్యుత్ చార్జీలు అప్పుడే పెంచేసారు.. విద్యుత్ వినియోగంలో పెరిగిన లోడ్‌కు సంబంధించి డెవలప్‌మెంట్ చార్జీల రూపంలో సెక్యూరిటీ డిపాజిట్‌లు వసూలు చేయడం వంటివన్నీ చేసేశారు. దీనిని కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సవరించాల్సి ఉంది. కిలోవాట్ లోడ్ జీఎస్‌టీతో కలుపుకుని సుమారు రూ.1500 డెవలప్‌మెంట్ చార్జీలు వడ్డించినట్లు నాటి విద్యుత్‌శాఖ అధికారులు చెప్పారు. బాయిలకాడ మీటర్లు పెట్టమని చెబుతూ వచ్చిన కెసిఆర్..ఇలా గృహ వినియోగ దారులపై ఎడాపెడా ఛార్జీలు వేసి ముక్కు పిండి వసూలు చేయించారు. ఘనత వహించిన పాలకుల కాలంలో వందల్లో వచ్చే బిల్లులు వేల రూపాయల్లో వచ్చాయి. వివిధ ఛార్జీల పేరుతో అదనపు బాదుడు సామాన్య, మధ్య తరగతి ప్రజలను షాక్‌కు గురిచేసాయి. వీటిని సవరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఎపిలో కూడా జగన్ హయాంలో విద్యుత్ చార్జీల భారం మోపారు. వాటిని కూడా అధికారంలోకి వచ్చిన టిడిపి సవరించడం లేదు. ఇళ్లలో ప్రతినెల రూ.200 నుంచి రూ.500లోపు విద్యుత్ బిల్లులు వస్తుండేవి. డెవలప్‌మెంట్ చార్జీలు ఒక్కసారి మాత్రమే వస్తాయని అవి తప్పనిసరిగా కట్టాల్సి ఉంటుందని విద్యుత్‌శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ భారం ఇప్పటికీ పడుతూనే ఉంది. ఇక ఎపిలో పరిస్థితి మరోలా ఉంది. పల్లెల్లో ఎప్పుడంటే అప్పుడు విద్యుత్ కట్ అవుతోంది. 9గంటల వ్యవసాయ విద్యుత్ అమలు కావడం లేదని రైతులు వాపోతున్నారు. విద్యుత్ కోసం రాత్రిళ్లు రైతులు పొలాల వద్ద పడిగాపులు పడుతున్నారు. లోడ్ పెరగడమే కారణం అంటున్న అధికారులు జిల్లాల్లో అనధికార విద్యుత్ కోతలు అమలు చేస్తున్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో ... ఎప్పుడు పోతుందో తెలియక ప్రజలు అల్లాడుతున్నారు. ముఖ్యంగా సమాచారం ఇచ్చేవారు లేకపోవడం తో విద్యుత్ మోటార్ల వద్ద రైతులకు కాలం గడుపుతున్నారు. వేసవి ప్రారంభం కాకుండానే ఇలా ఉంటే ముమ్మందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు.

ఎన్నికల కాలం కావడంతో పట్టించుకునే వారు కరువయ్యారు. చిన్న పరిశ్రమలకూ విద్యుత్ కష్టాలు తప్పడం లేదు. పూర్తిస్థాయిలో వరిసాగుకు నీరు అందటం లేదు. రాత్రిపూట ఫీడర్లు, సబ్‌స్టేషన్ల వారీగా కరెంటు ఇవ్వడంతో రైతులు వంతుల వారీగా రాత్రిపూటే పొలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఇకపోతే గ్రామీణ ప్రాంతాల్లో అనధికార విద్యుత్ కోతలను అమలు చేశారు. ముఖ్యంగా విద్యుత్ వినియోగం అనూహ్యంగా పెరిగిన సందర్భాల్లో గృహ విద్యుత్ వినియోగదారులకు సాయంత్రం, రాత్రి సమయాల్లో గంటనుంచి రెండుగంటల పాటు అనధికార కోతలు విధిస్తున్నారు. విద్యుత్ లోడ్ పెరిగిన సమయంలో అందుకు అనుగుణంగా డివిజన్ల వారీగా కోతలు విధిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ కోతలు మరింత పెరిగే అవకాశముందని అధికార వర్గాల సమాచారం. వ్యవసాయ సర్వీసులకూ గంటనుంచి రెండు గంటలపాటు అనధికార కోతలు అమలు చేస్తున్నారు. వ్యవసాయ అవసరాలకు పగటిపూట 9 గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్న ప్రభుత్వ ప్రకటనలు క్షేత్రస్థాయిలో అమలు కావటం లేదు. పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండటం లేదని చెబుతున్నప్పటికీ చిన్నతరహా పరిశ్రమలకు కోతల బెడద తప్పటం లేదు. దీనితో రైతులకు తీవ్ర ఇక్కట్లు తప్పడం లేదు. రబీలో మొక్కజొన్న, జొన్న పంటలూ అధికంగా సాగు చేస్తున్నారు. ఈ పరిస్థితిలో 5గంటలకే కుదిస్తే ఎలాగని రైతులు మండిపడుతున్నారు. గ్రామీణ ప్రాంతంలో 5 గంటల నుంచి 8 గంటలపాటు విద్యుత్ కోత విధిస్తున్నారు. దీంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. వ్యవసాయపంపు సెట్లకు ఉదయం 9గంటల విద్యుత్ సరఫరా చేయాల్సివుంది. అది సక్రమంగా అమలు కాకపోవడంతో మొక్కజొన్న, తెల్లజొన్న, అపరాల సాగుకు వ్యయ ప్రయాసలకోర్చి నీరు పెట్టుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. పట్టణ ప్రాతాల్లో రోజుమార్చి రోజు ఏదో ఒక ప్రాంతంలో విద్యుత్ లైన్ల మరమ్మతులు చేస్తున్నారు. దీనితో ఐదు గంటలపాటు సరఫరా నిలిపివేస్తున్నారు. వేసవి ప్రారంభం ముందే కోతలు మొదలయ్యాయని ముందు ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అక్రమణ చెరలో దేవాలయ భూములు

## కోట్లు విలువ చేసే భూములకు పట్టాలు- కదలని దేవాదాయ శాఖ అధికారులు

నల్లగొండ,ఫిబ్రవరి21 జిల్లాలో అనేక దేవాలయ భూములు ఆక్రమణకు గురయ్యాయి. కౌలుకు తీసుకున్న వారు కూడా చెల్లించడంలేదు. అలాగే అధికారులు కూడా గట్టిగా చర్యలు తీసుకోవడం లేదు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కూడా దేవాలయ భూములపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇంత జరుగుతన్నా దేవాదాయ శాఖ అధికారుల దృష్టి పెట్టడం లేదు. సర్వే నంబర్లు మార్చి రైతుబంధు సహా అనేక పథకాలు పొందారు.

దేవాదాయ భూముల పక్కనే ఉన్న సర్వే నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేయించుకొని రైతుబంధు పథకం కూడా పొందారు. భూములను స్వాధీనంచేస్తే ఆయా దేవాలయాల్లో దూప, దీప నైవేద్యాలతో పాటు మహోత్సవాలను నిర్వహించేం దుకు అవకాశం లభిస్తుందని పూజారులు ఆశపడుతున్నారు. ఆత్మకూర్(ఎస్) మండలం కందగట్ల లక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయం పరిధిలో 654 ఎకరాల భూమి ఉంది. ముందుగా కౌలుకు చేశారు. ఆ తర్వాత కౌలు చెల్లించడం మానేశారు. ఏకంగా పక్కా భూముల సర్వే నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. దేవాలయం మొత్తం శిథిలావస్థకు చేరింది. అక్కడ దేవాలయ భూములను పరిరక్షించే వారు కరువయ్యారు. అర్వపల్లి మండల కేంద్రంలోని యోగానంద లక్ష్మీనర్సింహ్మస్వామి ఆలయం పరిధిలో 750 ఎకరాల భూమి ఉండగా 650 ఎకరాల భూమి కౌలుకు తీసుకొని సేద్యం చేస్తున్నారు. సంవత్సరానికి రూ.500 మాత్రమే చెల్లించి కౌలు చేస్తున్నారు. మరో 100 ఎకరాలు అక్రమణకు గురయ్యాయి. ఎంతోమంది ఇళ్లు కట్టుకొని నివాసముంటున్నారు. రిజిస్ట్రేషన్లు కూడా మారిపోయాయి. మోతె మండలం ఉంద్రుగొండ లక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయం కింద 100కు పైగా ఎకరాలు ఉండేది. కౌలుకు తీసుకున్న వారు ఏకంగా ఆక్రమించుకున్నారు. మద్దిరాల మండలం గోరెంట్ల వేంకటేశ్వస్వామి, శివాలయాల కింద 150 ఎకరాల భూమి ఉంటే సుమారు 30 ఎకరాలభూమి అన్యాక్రాంతమైంది. నాగారం మండలంలోని ఫణిగిరి లక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయం, శ్రీరామ ఆలయానికి సంబంధించిన భూముల ను కూడా పట్టాలు చేసుకున్నట్లు సమాచారం. చివ్వెంల మండలం దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి గుడి కింద 26 ఎకరాల దేవాలయ భూమి ఉండగా 15 గుంటలు సబ్‌స్టేషన్ నిర్మాణానికి అందజేశారు. అది పోనూ మిగిలిన భూమిలో 5 ఎకరాల దాకా అన్యాక్రాంతమైనట్లు తెలుస్తుంది. చివ్వెంల మండలం ఉంద్రుగొండ ఫారెస్టు భూమి 2వేల ఎకరాలకు పైగా ఉండగా 100 ఎకరాల దాకా చుట్టు పక్కలా వారు అక్రమించు కున్నారు. పెన్‌పహాడ్ మండలంలోని నాగులపహాడ్ త్రికుతేశ్వర దేవాలయం కింద 4 ఎకరాల భూమి ఉండాల్సి ఉంది. కేవలం ఎకరం మాత్రమే ఉంది. పక్కా రైతులు అక్రమించుకొని పట్టాలు చేయించుకున్నారు. హుజుర్‌నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలోని వేణుగోపాలస్వామి దేవాలయం పరిధిలో 650 ఎకరాలుంటే 350 మంది రైతులు సేద్యం చేస్తున్నారు. ఎకరానికి రైతులు రూ.3వేలు కౌలు చెల్లిస్తున్నారు. దీనిలో కూడా 100 ఎకరాలు అన్యాక్రాంత మైనట్లు తెలుస్తుంది.

మోతె మండలంలోని ఉర్లుగొండ లక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయం పరిధిలో 80 ఎకరాల భూమి ఉండాలి. 15 ఎకరాల భూమి అన్యాక్రాంత మైంది. ఎస్సారెస్పీ కాల్వల కింద 6 ఎకరాల భూమి పోయింది. కౌలు కూడా కొంత మంది చెల్లించడం లేదని తెలుస్తుంది. అయితే వరుసగా విమర్శలు రావడంతో దేవాదాయ శాఖ ఇప్పుడిప్పుడే మేల్కొంటుంది. కబ్జాకు గురైన భూములను సంరక్షించు కోవాలని రాష్ట్ర వ్యాప్తంగా చర్యలు చేపట్టింది. దేవాలయాల సమీపంలో భూముల సర్వే నెంబర్లు బోర్డులపై రాసే కార్యక్రమం కొనసాగుతుంది. అక్రమిం చుకున్న వారు భూములను ఇవ్వకుంటే ఎండోమెంట్ ట్రిబ్యునల్ కోర్టుల్లో కేసులు నమోదు చేయాలని స్పష్టంగా ఆదేశాలు ఇచ్చారు.

# నాలాల విస్తరణకు రాజకీయ గ్రహణం?

### భారీ లక్ష్యాన్ని నీరుగారుస్తున్న స్వార్థం

హైదరాబాద్,ఫిబ్రవరి21 రాజధానికి పెనుముప్పుగా పరిణమించిన నాలాల విస్తరణకు కొంతమంది ప్రజాప్రతినిధులే అడ్డంకిగా తయారయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి. పెద్ద నాలాలను విస్తరించడం వల్ల నగరంలో ఎంత వర్షం పడినా ఒక్క ప్రాంతానికీ ముంపు ముప్పు లేకుండా చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. ఇటీవల హైడ్రా చర్యలను ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యతిరేకించిన విషయం తెలిసిందే.

దీనికి అనుగుణంగా సర్వే పూర్తయినా ఇంతవరకు విస్తరణ పనులు మొదలు కాలేదు. ఆక్రమణలతో ప్రవాహ సామర్థ్యం తగ్గి వర్షాకాలంలో ఆ నీరంతా కాలనీలను ముంచెత్తుతోంది. రాజకీయ ప్రయోజనాలను ఆశించి కొందరు అడ్డు తగలడంతో ముంపు ఇబ్బందులను తెచ్చిపెడుతున్నారు. ఫలితంగా ఆస్తి నష్టంతోపాటు అనేకమంది నిరాశ్రయులుగా మారుతున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో నాలాల వ్యవస్థను గాడిలో పెడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. అందుకు అనుగుణంగా నాలాల ఆక్రమణలపై సర్వేకు ఆదేశించారు. నాలాలను చాలా వరకు విస్తరిస్తే భవిష్యత్తులో ముంపు ఇబ్బంది ఉండదన్న భావనలో అధికారులకు తగు సూచనలు చేసి ప్రణాళికలు రూపొందించారు. వచ్చే వర్షాకాలం నాటికైనా కొన్ని నాలాలపై ఆక్రమణలను తొలగించి విస్తరించపోతే మళ్లీ నగరానికి ముంపు ముప్పు తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే నగరంలోని కొంతమంది ప్రజాప్రతినిధులు పది అడుగుల మేర విస్తరిస్తే వేలాది ఆక్రమణలను తొలగించాల్సి వస్తుందని, అదే జరిగితే ఆమక్రణదారుల నుంచి తీవ్రమైన ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని చెబుతున్నారు. ఆక్రమణలు తొలగించకుండా నాలాలు విస్తరించకుండా ప్రస్తుత ˘మున్న నాలాల్లో లోతుగా పూడిక తీస్తే సరిపోతుందని వీరి వాదనగా ఉంది. ఆక్రమణల తొలగింపు మొదలుపెడితే ప్రజల నుంచి పెద్దఎత్తున ఒత్తిడి వచ్చే అవకాశం ఉందని వీరు భయపడుతున్నారు. అందుకే విస్తరణకు మోకాలడ్డుతున్నారు. ప్రజాప్రతినిధులు ఒత్తిడితో నాలాల ఆక్రమణ తొలగింపు విస్తరణ వేగంగా ముందుకు వెళ్లడం లేదు. ఎలాగూ నిధులు సమస్య ఉంది కాబట్టి నాలాల్లో పూడిక తొలగింపుపైనే మహానగరపాలక సంస్థ అధికారులు దృష్టి పెట్టారు. ఈ నాలాలపై దాదాపు 12 వేల వరకు ఆక్రమణలు ఉన్నాయని తేల్చారు. వర్షపు నీరు వెళ్లేందుకు ఉన్న కాలువలన్నీ మురుగు నాలాలుగా మారిపోయాయి. గతంలో వర్షాకాలంలో నిజాంపేట, బాచుపల్లి, బండారి లేఅవుట్, నాచారం, ఆల్విన్ కాలనీ తదితర అనేక ప్రాంతాలు ముంపు నీటిలో చిక్కుకున్నాయి. వీటిని ఎంతమేర విస్తరించాలన్న దానిపైనా

సర్వేలో గుర్తించి అందుకు అనుగుణంగా మార్కింగ్ చేశారు. ప్రస్తుతం నగరంలో పడే వర్షం నీటినీ పరిగణనలోకి తీసుకుని ఈ నాలాలను కనీసం పది అడుగుల మేర అదనంగా విస్తరించాల్సిందేనని నిపుణులు తేల్చి చెప్పారు. లేని పక్షంలో భారీ వర్షాలొస్తే అనేక కాలనీలు ముంపు నీటిలో ఉండాల్సిందేనని తేల్చి చెప్పారు.

# దేశంలో సమస్యలపై కానరాని చిత్తశుద్ధి

## పరిష్కరించే చొరవ చూపని మోడీ- విపక్షాల అనైక్యతే బలంగా రాజకీయం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి21దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు దిగి రావడంలేదు. ద్రవ్యోల్బణం అదుపు కావ డం లేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు అభివృ ద్ధిని కాంక్షించిన ప్రజలు మూడోమారు నరేంద్ర మోడీకి అధికారం అప్పగించారు. కానీ జరుగుతున్న దేమిటి..? ప్రజల ధన, మాన, ప్రాణాలకే రక్షణ కరువైపోయింది. దేశంలో అత్యాచారాలు, అరాచకా లకు అడ్డూ అదుపులేకుండా పోయింది. దేశంలో ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హవా నడుస్తోంది! ఆయన వ్యూహాల ముందు మిగతా పార్టీల వ్యూహాలు చెల్లకుండా పోతున్నాయి. తనకు తిరుగు లేదనే భావనతో ఆయన వ్యవహరిస్తున్నారు. ఎన్నిక ఏదైనా గెలుపు తమదేనని అంటున్నారు. ప్రజల సమస్యలపై నేరుగా చర్చించే అవకాశం లేకుండా చేస్తున్నారు. పార్టీలో దీనిపై చర్చ జరగడం లేదు. దేశంలో ఏం జరుగుతుందో తెలుసుకునే వీలు లేకుండా పోయింది. విదేశీ పర్యటనలకు ఇస్తున్న ప్రాధాన్యం దేశంలో సమస్యలు తెలుసుకోవడానికి ఇవ్వడం లేదు. సమస్యలను పరిష్కరించ గలిగామని, వాటిని అధిగమించామని భావిస్తున్నారు. అదేరీతిలో ప్రజలను నమ్మించడానికి ప్రధాని నరేంద్రమోడీ గత పదేళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నారు. అందుకే ధరల పెరుగుదల, నిరుద్యోగం, జిఎస్టీ వంటి విషయాలను పార్లమెంటులో ప్రస్తావించి చర్చించే ధైర్యం నేటికీ చేయడంలేదు. వాటివల్ల కలిగిన నష్టాలను పూడ్చే ప్రయత్నం కూడా చేయడం లేదు. ఎవరూ ప్రశ్నిం చడానికి వీలుకాని భారీ బహిరంగసభల్లో మాత్రం అనర్గళంగా మాట్లాడుతూ విపక్షాలను దుమ్మెత్తి పోస్తుంటారు. అలాగే పార్లమెంటులో కూడా తన వాక్చాతుర్యాన్ని ప్రదర్శిస్తుంటారు. ఇతర దేశాల అగ్రనేతల ఆలింగనాల్లో సేదతీరుతున్న ప్రధాని మోడీకి దేశంలోని సమస్యలు అస్సలు కనిపించడం లేదు. సొంతపార్టీ నేతల చప్పట్లకు అలవాటు పడిన మోడీకి దేశంలోని ప్రజల ఇక్కట్లు వినిపిం చకపోవచ్చు. అందుకే సమస్యలు పరిష్కారం కాక ప్రజల్లో అసహనం రాజ్యమే లుతోంది. తాము కోరుకున ్నదేమిటి? దేశంలో జరుగుతున్న దేమిటి? అనే ప్రశ్న క్రమేణా బలపడుతోంది. అభివృద్ధి పేరుతో, పెట్టుబడులను ఆకర్షిం చడానికి ప్రధాని దేశాటనలు చేస్తూ దేశ సమస్యలను మాత్రం నడిబజారులో వది లారు. రైతుల ఆత్మహత్యలు – ఆక్రం దనలు, కార్మికుల ఆందోళనలు పట్టిం చుకోవడం లేదు. నల్లధనంపై పోరాటంలో తాము రాజకీయాలకు అతీతంగా నిర్ణయాలు తీసు కున్నామని అంటున్నారు. దేశంలో నల్లధనాన్ని, అవినీతిని నిర్మూలించడానికి పెద్దనోట్ల రద్దు నిర్ణయం తీసుకున్నట్లు ప్రధాని మోదీ పదేపదే చెప్పుకొచ్చారు. ఈ చర్య సత్ఫలితాలు ఇచ్చిందో లేదో మాత్రం చెప్పడం లేదు. నగదు రహిత లావాదేవీల నినాదం కూడా తెరవెనుకకు వెళ్లింది. ప్రజలకు సంబంధించిన విషయాలకన్నా ప్రభుత్వాన్ని నిలబెట్టుకునే ఆలోచనలే మోడీ ముందు ఎక్కువగా ఉంటాయి.

సూర్య
తెలుగు దిన పత్రిక
శనివారం 22
ఫిబ్రవరి 2025




## నాటికి అధిక ఆదాయ దేశంగా భారత్

**23-35 లక్షల కోట్ల డాలర్లకు దేశ జీడీపీ**

**సేవల రంగమే వృద్ధికి ప్రధాన చోదకం**

**బెయిన్ అండ్ కో-నాస్కామ్ నివేదిక వెల్లడి**

న్యూఢిల్లీ: వచ్చే 22 ఏళ్లలో (2047 నాటికి) భారత్ అధిక ఆదాయం కలిగిన దేశంగా అవతరించనుందని, జీడీపీ 23-35 లక్షల కోట్ల డాలర్లకు చేరుకోనుందని బెయిన్ అండ్ కో, నాస్కామ్ సంయుక్తంగా




గురువారం విడుదల చేసిన నివేదిక అంచనా వేసింది. భారత సేవల రంగమే వృద్ధికి ప్రధాన చోదకం కానుందని నివేదికలో పేర్కొంది. మరిన్ని ముఖ్యాంశాలు. 2047 నాటికి భారత జీడీపీలో సేవల రంగం వాటా 60 శాతానికి పెరగనుంది. మాన్యుఫాక్చరింగ్ రంగం 32 శాతం వాటా కలిగి ఉండనుంది. ఈ రెండూ ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషించనున్నాయి.

ముస్ముందు దశాబ్దాల్లో దాదాపు 20 కోట్ల ఉద్యోగాల కల్పన జరగవచ్చు. అధికాదాయం పంచే ఆధునిక ఉద్యోగాల కల్పన ద్వారా ఆర్థికంగా బలపడే వినూత్న అవకాశం భారత్ కలిగి ఉంది. రంగాల వారీగా సాంకేతిక పురోగతి ప్రణాళికలు ఈ పరివర్తనంలో కీలక పాత్ర పోషించగలవు. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత చిప్ డిజైన్, మాన్యుఫ్యాక్చరింగ్‌లో పూర్తి స్థాయి యాంత్రీకరణ, విడిభాగాల తయారీ, డిజైన్‌తో తిరోగమన అనుసంధానం ద్వారా ధరలో పోటీ సామర్థ్యం, ఆవిష్కరణల సామర్థ్యాన్ని పెంచనుంది. దాంతో ఆ రంగ ఎగుమతి వాటా 24 శాతం నుంచి 2047 నాటికి 45-50శాతానికి పెంచుకునే వీలుంటుంది. అలాగే, జీడీపీలో ఈ రంగం వాటా 3 శాతం నుంచి 8-10 శాతానికి చేరుకోవచ్చు. 2023 నాటికి దేశంలో ఉత్పత్తయ్యే మొత్తం విద్యుత్‌లో పునరుత్పాదక ఇంధన రంగం వాటా 24 శాతంగా ఉండగా.. 2047 నాటికి 70 శాతానికి చేరుకోవచ్చు. ఐసీఈ మార్కెట్లో వాటా పెంచుకోవడంతో పాటు ఈవీలకు మారడం ద్వారా వాహన విడిభాగాల ఎగుమతుల రంగం 2047 నాటికి 20,000-25,000 కోట్ల స్థాయికి చేరుకోవచ్చు. ఎలక్ట్రానిక్స్, ఎనర్జీ, రసాయనాలు, ఆటోమోటివ్, సర్వీసెస్ రంగాలు వ్యూహాత్మక వృద్ధి చోదకాలుగా పనిచేయనున్నాయి. పెరుగుతున్న ఆదాయాలు, నిపుణులతో పాటు మెరుగవుతున్న మౌలిక వసతులు ఆర్థిక వృద్ధికి దోహదపడనున్నాయి.

## తత్కాల్ టికెట్లు బుక్

### చేసుకునేటప్పుడు ఈ సీక్రెట్ తెలుసుకోండి..

### లేకపోతే మీ ఆశలు ఆవిరైపోతాయి




అత్యవసరంగా రైలులో ప్రయాణించేవారి కోసం భారతీయ రైల్వే తత్కాల్ టికెట్ల విధానాన్ని ప్రవేశపెట్టింది. తత్కాల్‌లో టికెట్లు చేసేటప్పుడు కొందరు వెయిటింగ్ లిస్ట్ ఉన్నా.. కన్ఫర్మ్ అవుతుందనే అభిప్రాయంతో టికెట్లు బుక్ చేస్తారు. ఇంతకీ తత్కాల్ వెయిటింగ్ లిస్ట్ టికెట్లు కన్ఫర్మ్ అవుతాయా.. ఎంతమేరకు అవకాశాలు ఉన్నాయి

తత్కాల్ టికెట్లు బుక్ చేసుకునేటప్పుడు ఈ సీక్రెట్ తెలుసుకోండి.. లేకపోతే మీ ఆశలు ఆవిరైపోతాయిప్లానింగ్ లేని దూరపు ప్రయాణాలు చేయాలంటే సామాన్య, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండేది రైలు ప్రయాణం. అనుకోని ప్రయాణాలు చేసే ప్రయాణికుల కోసం భారతీయ రైల్వే రిజర్వేషన్ కోచ్‌లలో కొన్ని సీట్లను తత్కాల్ కోటాకు కేటాయిస్తోంది. రైలు బయలుదేరే స్టేషన్ నుంచి ఒక రోజు ముందు తత్కాల్ కోటా టికెట్లను బుక్ చేసుకోవచ్చు. దీంతో చాలామంది తత్కాల్ టికెట్లు ఎప్పుడు ఓపెన్ అవుతాయా అంటూ ఎదురుచూస్తుంటారు. తీరా టికెట్లు ఓపెన్ అయిన తర్వాత ఒకటి నుంచి రెండు నిమిషాల్లోనే ప్రధాని రైళ్లల్లో టికెట్లు బుక్ అయిపోతూ ఉంటాయి. దీంతో మనకు టికెట్లు దొరకడం చాలా కష్టమవుతోంది. కొంతమంది తత్కాల్‌లో వెయిటింగ్ లిస్ట్ టికెట్లను బుక్ చేస్తుంటారు. సాధారణంగా తత్కాల్‌లో పది నుంచి పదిహేను వెయిటింగ్ లిస్ట్ ఉంటే కన్ఫర్మ్ అవుతాయనే ఆశతో టికెట్లు బుక్ చేస్తుంటారు. తీరా చార్ట్ తయారైన తర్వాత టికెట్ కన్ఫర్మ్ కాకపోవడంతో ఎంతో నిరాశ చెందుతారు. కొంతమంది ప్రయాణాన్ని రద్దు చేసుకుంటే.. మరికొందరు జనరల్ టికెట్ తీసుకుని ప్రయాణం చేయడానికి ఆసక్తి చూపిస్తారు. మరికొంతమంది బస్సులో వెళ్లేందుకు ఆసక్తి చూపిస్తారు. అసలు తత్కాల్‌లో వెయిటింగ్ లిస్ట్ టికెట్లు బుక్ చేసుకోవచ్చా.. అలాచేస్తే కన్ఫర్మ్ అవ్వడానికి ఎంతమేరకు అవకాశాలుంటాయనేది తెలుసుకుందాం.సాధారణ వెయిటింగ్ లిస్ట్ టికెట్లతో పోలిస్తే తత్కాల్ వెయిటింగ్ లిస్ట్ టికెట్లు కన్ఫర్మ్ కావడం అసాధ్యమనే చెప్పుకోవాలి. ఒక రైలులోని మొత్తం టికెట్లలో ఎక్కువమొత్తం టికెట్లను జనరల్ కేటగిరికి కేటాయిస్తారు. కొన్ని సీనియర్ సిటిజన్, మరికొన్ని మహిళా కోటాకు కేటాయించి. కొన్నింటిని తత్కాల్ కోటా కోసం పెడతారు. మరికొన్ని బెర్తులను ఈక్యూ కోసం కేటాయిస్తారు. సాధారణ కోటాలో రిజర్వేషన్లు చేయించుకుని క్యాన్సిల్ చేసుకుంటే వెయిటింగ్ లిస్ట్ టికెట్లు కన్ఫర్మ్ కావడానికి అవకాశం ఉంటుంది. సీనియర్ సిటిజన్, మహిళలకోటాతో పాటు ఈక్యూలో బెర్తులు మిగిలిపోయినా వాటిని సాధారణ కోటాలో వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న వారికి కేటాయిస్తారు.

## ఊగుజరాత్, కేరళ సెమీఫైనల్‌లో వివాదాస్పద



కేరళ క్రికెట్ జట్టు 2024-25 రంజీ ట్రోఫీ ఫైనల్లోకి ప్రవేశించడం ద్వారా కొత్త చరిత్ర సృష్టించింది. కేరళ రంజీ ఫైనల్‌లోకి ప్రవేశించడం చరిత్రలో ఇదే తొలిసారి. ఫిబ్రవరి 26 నుంచి ప్రారంభమయ్యే ఫైనల్ మ్యాచ్‌లో విదర్భతో తలపడనుంది ఆ జట్టు. సెమీ-ఫైనల్స్‌లో కేరళ గుజరాత్‌తో హోరాహోరీగా తలపడి డ్రా చేసుకుంది. కానీ మొదటి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం ఉన్నందున కేరళను ఫైనల్‌కు పంపించారు. గుజరాత్ చివరి వికెట్ విషయంలో భారీ వివాదం చెలరేగింది. దీంతో ఈ మ్యాచ్ హాట్ టాపిక్ అయింది. సెమీఫైనల్ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన కేరళ 457 పరుగులు చేసింది. కేరళ తరఫున మహ్మద్ అజారుద్దీన్ 177 పరుగులతో అజేయంగా నిలిచాడు. 458 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ 9 వికెట్ల నష్టానికి 455 పరుగులు చేసింది. అప్పుడు మూడు పరుగులు చేస్తే గుజరాత్ గెలుస్తుంది ఒక వికెట్ తీస్తే కేరళ విజయం సాధిస్తుంది. ఇక్కడ రంజీ ట్రోఫీలో మ్యాచ్ డ్రా అయితే, మొదటి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం సాధించిన జట్టు గెలుస్తుంది. గుజరాత్ కేరళపై కనీసం ఒక పరుగు ఆధిక్యం పొందేలా చూసుకోవాలి. కానీ గుజరాత్ స్కోరు 455/9గా ఉన్నప్పుడు నాగవాస్వాలా క్రీజులో బ్యాటింగ్ చేస్తున్నాడు. అతను షాట్ కొట్టాడు. బంతి 'సిల్లీ మిడ్-ఆన్'లో ఉన్న ఫీల్డర్ హెల్మెట్‌ను తాకి పైకి లేచింది. గాల్లో ఉన్న బంతిని మరోవైపు ఉన్న సచిన్ బేబీ క్యాచ్ పట్టాడు. బంతి గాల్లో ల్యాండ్ కాలేదు కాబట్టి కేరళ ఆటగాళ్లు క్యాచ్ అవుట్ కోసం గట్టిగా అప్పీల్ చేశారు. నాగ్‌వాస్వాలా అవుట్ అయినట్టు అంపైర్ కూడా ప్రకటించేశాడు. దీంతో గుజరాత్ 455 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. దీంతో కేరళకు తొలి ఇన్నింగ్స్‌లో 2 పరుగుల ఆధిక్యం లభించింది. ఈ ఆధిక్యం ఆధారంగా, కేరళ ఫైనల్‌లోకి ప్రవేశించగలిగింది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ 2017 సంవత్సరంలో ఒక కొత్త రూల్ తీసుకొచ్చింది. ఈ రూల్ ప్రకారం బంతి ఫీల్డర్ హెల్మెట్‌ను తాకి క్యాచ్ పట్టినా రన్ అవుట్ చేసినా అది అవుట్‌గాని చూస్తారు. ఈ రూల్ ప్రకారం కేరళ జట్టు 74 ఏళ్ల తర్వాత రంజీ ట్రోఫీ ఫైనల్‌కు చేరుకుంది. కేరళ క్రికెట్ జట్టు 1950 సంవత్సరంలో ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ జట్టు రంజీ ట్రోఫీ ఫైనల్‌కు చేరుకోలేదు. ఇప్పుడు తొలిసారి ఫైనల్‌లో ఆడబోతోంది.

## హార్దిక్‌ను ట్రోల్ చేస్తున్న నెటిజన్లు



ఛాంపియన్స్ ట్రోఫీ తొలి మ్యాచ్‌లో శుభ్‌మాన్ గిల్ 101 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. బంగ్లాదేశ్‌పై గిల్ చేసిన ఈ సెంచరీలో 2 సిక్సర్లు, 9 ఫోర్లు బాదాడు. ఈ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో గిల్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ వరించింది. గిల్ చేసిన ఈ సెంచరీలో కేఎల్ రాహుల్ పాత్ర చాలా ఎక్కువ ఉందని సోషల్ మీడియాలో అభిమానులు కితాబు ఇస్తున్నారు.

గిల్ తన సెంచరీ పూర్తి చేయడానికి తన అర్ధ సెంచరీని రాహుల్ త్యాగం చేశాడు. ఒక వేళ రాహుల్ ఔటై ఉంటే హార్దిక్ పాండ్యా వచ్చే వాడని అతను పెద్ద షాట్లు ఆడేవాడని ట్రోల్ చేస్తున్నారు. హార్దిక్ వచ్చి ఉంటే మాత్రం గిల్ సెంచరీ గురించి మర్చిపోవాల్సిందనంటూ సెటైర్లు వేస్తున్నారు. 229 పరుగుల లక్ష్యంతో భరిలోకి దిగిన భారత్‌కు రోహిత్ శర్మ, గిల్ అద్భుతమైన ఆరంభాన్ని అందించారు. వీరిద్దరూ కలిసి తొలి వికెట్‌కు 69 పరుగులు జోడించారు. ఈ జోడీ జోరు మీద ఉన్న టైంలో రోహిత్ వికెట్ పడింది. ఆ తర్వాత మ్యాచ్ కాస్త నెమ్మదించింది. ఇలా 144 పరుగుల వద్ద నాల్గు వికెట్లను కోల్పోయింది టీమిండియా. ఒకవైపు వికెట్లు పడుతుంటే గిల్ మాత్రం ఏకాగ్రతతో ఆడుతూ వచ్చాడు. తర్వాత అతనికి కెఎల్ రాహుల్ మంచి మద్దతు ఇచ్చాడు. దీంతో ఇద్దరూ కలిసి జట్టును విజయపథంలోకి తీసుకెళ్లారు. రాహుల్ 47 బంతుల్లో 41 పరుగులు చేశాడు. కెఎల్ రాహుల్ తన అర్ధ సెంచరీ గురించి ఏ మాత్రం పట్టించుకోలేదు. శుభ్‌మాన్ గిల్ సెంచరీ పూర్తి చేసేలా సహకారం అందించాడు ఇదే విషయాన్ని సోషల్ మీడియా వేదికగా అభిమానులు రాసుకొస్తున్నారు. రాహుల్ ఔట్ అయ్యి, హార్దిక్ పాండ్యా మైదానంలోకి వచ్చి ఉంటే దూకుడుగా ఆడేవాడని గుర్తు చేస్తున్నారు. ఈ దూకుడుతో గిల్ సెంచరీ కోల్పోవాల్సి వచ్చేదని అంటున్నారు. “2023 ప్రపంచ కప్‌లో కూడా విరాట్ కోహ్లీ సెంచరీకి రాహుల్ సహకరించిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు అభిమానులు. అప్పుడు కూడా తన అర్ధ సెంచరీ గురించి కెఎల్ రాహుల్ పట్టించుకోలేదు ఇప్పుడు కూడా అదే చేశాడని అంటున్నారు.

## విరాట్ కోహ్లీ అద్భుతమైన బ్యాటర్

- దేశం కోసం ఎన్నో కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు
- ఛేజింగ్‌లో మాత్రం సచిన్ కంటే కోహ్లీనే గొప్ప
- మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. విరాట్ కోహ్లీ అద్భుతమైన బ్యాటర్ అని, దేశం కోసం ఎన్నో కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడని కొనియాడాడు. సచిన్ టెండూల్కర్ తనకు రోల్ మోడల్ అని చెప్పిన సెహ్వాగ్.. ఛేజింగ్‌లో మాత్రం సచిన్ కంటే కోహ్లీనే గొప్ప అని అభిప్రాయపడ్డాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. బంగ్లాదేశ్ విధించిన 229 పరుగుల లక్ష్యాన్ని 46.3 ఓవర్లలోనే పూర్తి చేసింది. అయితే ఈ లక్ష్యాన్ని టీమిండియా 35 ఓవర్లలోనే పూర్తి చేస్తుందని భావించానని సెహ్వాగ్ తెలిపాడు. ఈ టార్గెట్ ఛేజింగ్ విషయంలో ఏ మాత్రం కంగారు పడలేదని తెలిపాడు. తాజాగా ఓ ఛానెల్‌తో మాట్లాడిన సెహ్వాగ్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'ప్రతీ ఆటగాడి ఫేవరేట్, నా రోల్ మోడల్ సచిన్ టెండూల్కర్. అతనితో కలిసి మైదానంలో అడుగుపెడుతుంటే సింహంతో అడవిలోకి వెళ్తున్నట్లు ఉండేది. ప్రతీ ఒక్కరు సచిన్‌ను చూసేవారు. అప్పుడు నేను నిశ్శబ్దంగా పరుగులు చేసేవాడిని. అయితే, లక్ష్య ఛేధనలో మాత్రం సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీలో ఎవరు అంటే మాత్రం నేను కోహ్లీవైపే మొగ్గు చూపిస్తాను. 2011-12 నుంచి ఇప్పటి వరకు కోహ్లీ చాలా మారిపోయాడు. ముఖ్యంగా అతని ఫిట్‌నెస్, ఆటలో నిలకడ అద్భుతం. దేశం కోసం ఎన్నో కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు.భారత్-బంగ్లాదేశ్ మ్యాచ్‌లో నేను ఏ దేశలో కంగారు పడలేదు. ఎందుకంటే ప్రత్యర్థి బంగ్లాదేశ్. నేను ఆడే సమయంలోనే బంగ్లాదేశ్‌ను చూసి ఎప్పుడూ భయపడలేదు. అలాంటిది ఇప్పుడు ఎలా టెన్షన్ పడుతాను. అసాధారణ ప్రదర్శన చేయడానికి బంగ్లాదేశ్ ఏమైనా పాకిస్థానా? ఆస్ట్రేలియానా? మ్యాచ్‌లో భారత్ నాలుగు వికెట్లు కోల్పోయినా సరే ఇబ్బందేమి లేదు. అయితే చాలా తేలికగా విజయం సాధించాల్సిన మ్యాచ్. రోహిత్, విరాట్, శ్రేయస్ అయ్యర్‌లో ఒకరు క్రీజులో ఉండుంటే భారత్ 35 ఓవర్లలోనే మ్యాచ్ ముగించేది.'అని సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు.

సాయి సూర్య తెలుగు దిన పత్రిక
శనివారం 22 ఫిబ్రవరి 2025

# చిరంజీవి ప్రోత్సాహం మరువలేనిది




సందీప్ కిషన్ మజాకా'తో ప్రేక్షకులను అలరించేందుకు నటుడు సందీప్ కిషన్ సిద్ధమయ్యారు. ఈ మూవీ మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26న ఇది విడుదల కానుంది.

ఈసందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సందీప్‌కిషన్ పలు విశేషాలు పంచుకున్నారు. కెరీర్‌లో తాను ఎన్నో ఎత్తుపల్లాలు చూశానని అన్నారు. ప్రస్తుతం మంచి ప్రాజెక్ట్‌లు చేస్తున్నానని తెలిపారు. ఎవరి సపోర్ట్ లేకుండా నేను పరిశ్రమలోకి వచ్చాను. కెరీర్ పరంగా ఎత్తుపల్లాలు చూశాను. 'ఒక్క అమ్మాయి తప్పు' సినిమా ముందు వరకూ ఎంతోమంది దర్శక, నిర్మాతలు తమ కథలను నాతో పంచుకునేవారు. కథలపై నాకొక మంచి జడ్జిమెంట్ ఉంటుందని వారు నమ్మేవారు. కానీ ఆ తర్వాత పరిస్థితి మారిపోయింది. నా సినిమాలు వరుస పరాజయాలుఅందుకోవడంతో నా జడ్జిమెంట్ సరైనది కాదని వారు భావించారు. కెరీర్‌లో వరుస అపజయాలు, రిలేషన్‌షిప్ బ్రేకప్.. జీవితంలో ఏం జరుగుతుందో అర్థంకాక ఎంతో బాధపడ్డా. రోజుకు అరకిలో ఐస్‌క్రీమ్, చాక్లెట్స్ తినేశా. నా బరువు 97 కిలోలకు చేరింది. ఆ సమయంలో నా స్నేహితుడు రూ.కోటి ఇస్తే 'నిను వీడని నీడను నేనే' చేసి రూ.6 కోట్లు రాబట్టా. అక్కడినుంచి జాగ్రత్తగా కథలు ఎంచుకుంటూ కష్టపడుతున్నా' అని సందీప్ కిషన్ అన్నారు.

# అంజనాదేవికి ఏమీ కాలేదు

## సోషల్ మీడియా వార్తలపై చిరుటీమ్ స్పందన







మెగాస్టార్ చిరంజీవి తల్లి అంజనాదేవి అస్వస్థతకు గురైయినట్లు ఉదయం నుంచి సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అయ్యాయి. శుక్రవారం తెల్లవారుజామున అంజనాదేవి అస్వస్థతకు గురవడంతో కుటుంబసభ్యులు నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించినట్లు.. వైద్యులు ప్రస్తుతం అంజనమ్మకి చికిత్స అందిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలపై చిరంజీవి టీమ్ తాజాగా స్పందించి స్పష్టత ఇచ్చింది. అంజనాదేవి అస్వస్థతకు గురైయినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని తెలిపింది. రెగ్యులర్ చెకప్‌లో భాగంగానే గత వారం అంజనమ్మను ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు తెలిపింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం బాగానే ఉందని చిరంజీవి టీమ్ వెల్లడించింది.

# మేనల్లుడు హీరోగా ధనుష్ దర్శకత్వం

జాబిలమ్మ నీకు అంతకోపమా..బాగుందన్న నటి కీర్తి




హీరో ధనుష్ నల్లుడు పవిష్ నారాయణ్ నటుడిగా ఎంట్రీ ఇచ్చిన చిత్రం 'నిలవుకు ఎన్‌మేల్ ఎన్నడి కోబమ్' ధనుష్ దర్శకత్వంలో ఇది తెరకెక్కింది. అనిఖ సురేంద్రన్, ప్రియాప్రకాశ్ వారియర్, మాథ్యూ థామస్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. శుక్రవారం ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకువచ్చింది. తాజాగా దీనిని నటి కీర్తిసురేశ్ వీక్షించారు. ఈ సినిమా తనకెంతో నచ్చిందని సోషల్‌మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. ధనుష్ మేకింగ్ స్టైల్‌ను ఆమె మెచ్చుకున్నారు. 'ఇప్పుడే ఈ చిత్రాన్ని వీక్షించాను. సినిమా చాలా కొత్తగా, చూడచక్కగా ఉంది. ధనుష్.. మీ డైరెక్షన్‌లో మరో విభిన్నమైన కథను సృష్టించారు. మీ మేకింగ్ స్టైల్ నాకెంతో నచ్చింది. ఇంతమంది నటీనటులను స్క్రీన్‌పై చూడటం ఎంతో సంతోషంగా ఉంది. పవిష్.. హావభావాలు, వాయిస్, యాక్షన్ ఇలా ప్రతి విషయంలో నువ్వు ధనుష్‌ని గుర్తుచేశావు. అద్భుతమైన చిత్రంతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టావు. మాథ్యూ థామస్.. నీ పాత్ర ప్రేక్షకులకు ఎంతగానో గుర్తుండి



పోతుంది. ప్రియాంకా మోహన్.. నీ డ్యాన్స్ అదిరింది. టీమ్ అందరికీ అభినందనలు' అని ఆమె రాసుకొచ్చారు. ఇదే చిత్రం తెలుగులో 'జాబిలమ్మ నీకు అంత కోపమా' అనే పేరుతో విడుదలైంది. రొమాంటిక్ కామెడీ కథతో దీనిని సిద్ధం చేశారు. 'రాయన్' తర్వాత ధనుష్ దర్శకత్వం వహించిన చిత్రమిదే కావడంతో ప్రమోషన్స్ సమయంలోనే ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది.

# మణిరత్నం సినిమాలో ఛాన్స్ కొట్టేసిన నవీన్ పోలిశెట్టి



టాలీవుడ్ యువ కథానాయకుడు నవీన్ పోలిశెట్టి బంపరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. తాజాగా ఆయన దిగ్గజ దర్శకుడు మణిరత్నంతో సినిమా చేయబోతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, జాతి రత్నలు, మిస్ శెట్టి, మిస్టర్ పోలిశెట్టి సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు నవీన్. సినిమా సినిమాకు గ్యాప్ తీసుకునే నవీన్ ఇటీవల యాక్సిడెంట్ కావడంతో చేయికి గాయం అయ్యింది. దీంతో ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. అయితే నవీన్ ప్రస్తుతం చేస్తున్న చిత్రం అనగనగా ఒకరాజు. మీనాక్షి చౌదరీ ఈ సినిమాలో కథనాయికగా నటిస్తుంది. ఈ సినిమా అనంతరం నవీన్ మణిరత్నం సినిమాలో చేయబోతున్నట్లు తెలుస్తుంది. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి త్వరలోనే అన్ని వివరాలు వెల్లడించనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. మణిరత్నం విషయానికి వస్తే.. ప్రస్తుతం థగ్ లైఫ్ అనే సినిమను తెరకెక్కిస్తున్నాడు. కమల్ హాసన్, శింబు ప్రధాన పాత్రల్లో వస్తున్న ఈ చిత్రం ఈ సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# హరిహర వీరమల్లు నుంచి కొల్లగొట్టినాదిరో..పాట



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'హరిహర వీరమల్లు' నుండి సెకండ్ సింగిల్ 'కొల్లగొట్టినాదిరో' ఫిబ్రవరి 24న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా శుక్రవారం సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. కథానాయకుడు పవన్ కళ్యాణ్ తో పాటు కథానాయిక నిధి అగర్వాల్ పై ఈ పాటను నైట్ ఎఫెక్ట్స్ లో చిత్రీకరించారు. విశేషం ఏమంటే... ఇందులో అనసూయ భరద్వాజ్‌తో పాటు పూజిత పొన్నాడ కూడా స్పెషల్ అపీయరెన్స్ ఇచ్చింది. 'కోర కోర మీసాలతో, కొదమ కొదమ అడుగులతో... కొంటెకొంటె చణుకులతో, కొలిమి లాంటి మగటిమితో... సరసర వచ్చినాడు చిచ్చర పిడుగంటి వాడు' అంటూ సాగే ఈ పాటను చంద్రబోస్ రాశారు. దీనిని ఎం.ఎం. కీరవాణి స్వరపర్చగా, దీనిని మంగ్లీ , రాహుల్ సిప్లిగంజ్, రమ్య బెహరా, యామిని ఘంటసాల గానం చేశారు.ఎ .ఎం. రత్నం సమర్పణలో ఆయన సోదరుడు దయాకం రావు 'హరిహర వీరమల్లు' సినిమాను నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా ఇది విడుదల కాబోతోంది. తొలి భాగాన్ని మార్చి 28న విడుదల చేయబోతున్నారు. ఈ సినిమాకు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. అయితే బాలెన్స్ ఉన్న చిత్రీకరణ ను పూర్తి చేసే బాధ్యతను ఎ.ఎం. రత్నం తనయుడు జ్యోతికృష్ణ భుజానికి కెత్తుకున్నాడు. పవన్ కళ్యాణ్ పాల్గొనగా నాలుగు రోజుల ఎ÷–లాష్ బ్యాక్ ఎపిసోడ్ ఒక్కటి ఇంకా చిత్రీకరించాల్సి ఉందని, అది మినహా మిగిలిన భాగానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ మొత్తం జరుగుతోందని తెలుస్తోంది.

Printed Published and owned by Polagoni Rajesh ,Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510.at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh,www.saisuryaa. com.mail :saisuryaadaily@gmail.com